TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 209 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, జూన్ 30, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## సూపర్ స్పెషాలిటీ ఆసత్రి

# నిర్మాణ వ్యయం పెంపు






- నిబంధనలకు విరుద్ధంగా అనుమతులపై సీఎం ఆగ్రహం
- మౌఖిక ఆదేశాలతో ఎలా పెంచుతారని రేవంత్ ప్రశ్న
- గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశం

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం విషయంలో ఇష్టారీతిన అంచనా వ్యయం పెంచడంపై అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ.1100 కోట్లున్న అంచనా వ్యయాన్ని రూ.1726 కోట్లకు ఎలా పెంచారని సీఎం ప్రశ్నించారు. కేవలం మౌఖిక ఆదేశాలతో రూ.626 కోట్ల వ్యయం ఎలా పెంచుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచడమేంటని ఫైరయ్యారు. నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాల్సిందేనని నిర్మాణ సంస్థకు తేల్చి చెప్పారు.

వరంగల్,జూన్29(పీపుల్స్ మోటివేషన్):



2

## సీఎం పెన్షన్ల పంపిణీ షెడ్యూలు ఖరారు

**పెనుమాకలో నేరుగా అందచేయనున్న బాబు**



**అమరావతి,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. తాడేపల్లి మండలం పెనుమాకలో పెన్షనర్ల ఇంటికి వెళ్లి పెన్షన్లను తన చేతుల మీదుగా అందజేయనున్నారు. దేశ చరిత్రలో లబ్దిదారుల ఇంటికి వెళ్లి సీఎం పెన్షన్ పంపిణీ చేయడం ఇదే తొలిసారి. పేదింటి మహిళకు సీఎం స్వయంగా పెన్షన్ అందచేయడం ఇదే ప్రథమం. సీఎం పర్యటనతో పెనుమాక వచ్చి అధికారులు పరిశీలించారు. పెన్షన్ లబ్దిదారుల జాబితా అధికారులు సేకరించారు. అయితే మంగళగిరి నియోజకవర్గం పెనుమాక గ్రామంలో సుగాలి తండాకు చెందిన తండ్రి, కూతుళ్లకు జూలై నెల 1న ఇంటికి వెళ్లి సీఎం చంద్రబాబు పెన్షన్ ఇవ్వనున్నారు. పెనుమాక గ్రామానికి చెందిన ఇస్లావత్ సాయికి ఒంటరి మహిళా పెన్షన్ కింద పెంచిన రూ.1000తో కలిపి రూ.4000 వేలు ఏప్రిల్, మే, జూన్‌లో పెంచిన పెన్షన్ రూ.3 వేలు కలిపి మొత్తం రూ.7వేలు స్వయంగా అందించనున్నారు. ఆమె తండ్రి బానావత్ పాములుకు పెంచిన వెయ్యి రూపాయిలతో కలిపి రూ. 4 వేలు ఏప్రిల్, మే, జూన్ నెలలను కలిపి మొత్తం మొత్తంగా రూ.7 వేలు స్వయంగా అందజేస్తారు.కాసేపు బానావత్ పాముల ఇంటి వద్దే ఉండి అక్కడ నుంచి అంగన్వాడీ కేంద్రానికి కాలినడకన చేరుకోనున్నారు. అంగన్వాడీ కేంద్రం ముందున్న చెట్టు వద్ద నిలబడి గ్రామస్థులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. సీఎం గ్రామస్థులతో మాట్లాడే ప్రాంతానికి ప్రజావేదికగా నామకరణం చేశారు. ప్రజల సమస్యలు వినే ప్రజావేదికను మాజీ సీఎం జగన్ కూల్చేసిన విషయం తెలిసిందే. పెనుమాక గ్రామంలో ప్రజలతో మాట్లాడే ప్రాంతానికి ప్రజావేదికగా సీఎం చంద్రబాబు నాయుడు నామకరణం చేయనున్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి భంగపాటు తప్పదు

**జార్ఖండ్‌లో పూర్తిగా తుడిచిపెట్టుకు పోవడం ఖాయం**

**మాజీ సీఎం హేమంత్ సోరేన్ జోస్యం**

2

## ఈవీఎం, వీవీప్యాట్లకు కట్టుదిట్టమైన భద్రత

**గోదామును తనిఖీ చేసిన సీఈవో ముఖేష్ కుమార్ మీనా**







**విజయవాడ,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీప్యాట్ గోదాము భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. వనివారం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.. సమన్వయ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ల భద్రతకు చేసిన ఏర్పాట్లను క్షుణ్నంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.సృజన మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్నంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మూడు నెలలకోసారి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదామును త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నిశితంగా పరిశీలించినట్లు వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తతతో ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీ ప్రక్రియలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులతో పాటు వై.రామయ్య (తెదేపా); వై.ఆంజనేయ రెడ్డి, ఎల్.శివరామ ప్రసాద్ (వైఎస్ఆర్‌సీపీ); బి.కిరణ్ (ఐఎన్‌సీ), వై.కృష్ణకిషోర్ (నవతరం పార్టీ) తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో మైనారిటీ విద్యార్థుల హాస్టల్ ఏర్పాటుకు చర్యలు

**సమగ్రశిక్షా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి టీజీ భరత్**



**కర్నూలు, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

నగరానికి దూరంగా ఉన్న మైనారిటీ విద్యార్థుల వసతిగృహాన్ని కర్నూలు నగరంలో ఏర్పాటుచేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అతిథిగృహంలో ఆయన సమగ్ర శిక్షా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో ఉన్న పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2014-2019 మధ్య విద్యార్థుల హాజరు, పాఠశాలల నిర్వహణతో పాటు గడిచిన ఐదేళ్లలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపాలని చెప్పారు. ప్రధానంగా పదేళ్లకు పైబడిన పాఠశాలల బిల్డింగుల సామర్థ్యాన్ని వెంటనే పరిశీలించి రిపోర్ట్ తయారుచేయాలన్నారు. పాఠశాలల గోడలు ఏ మాత్రం ప్రమాదంగా ఉన్నా వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశాలు జారీచేశారు. తమ ప్రభుత్వంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ


- 1ననే 90శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి
- బ్యాంకుల నుంచి ముందే నగదు తెప్పించుకోవాలి
- కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

5

## నేడు నిజామాబాద్‌లో డిఎస్ అంత్యక్రియలు

**హాజరు కానున్న సిఎం రేవంత్, మంత్రులు**





**నిజామాబాద్,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ అంత్యక్రియలకు ఆదివారం సిఎం రేవంత్ సహా కాంగ్రెస్ ప్రముఖులు హాజరు కానున్నారు. ఆయన అంత్యక్రియలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్.. తెల్లవారు జామున 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. అయితే కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం పీసీసీ మాజీ చీఫ్ డీఎస్ పార్థీవదేహంపై పార్టీ కండువా, జెండా కప్పి కాంగ్రెస్ నేతలు గౌరవించారు. డీఎస్ పార్థివ దేహంపై కాంగ్రెస్ కండువా కప్పగానే డీఎస్ చివరి కోరిక తీరిందని ఆయన స్నేహితులు చెబుతున్నారు. కాగా.. డీఎస్‌కు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం నిజామాబాద్‌లో డీ శ్రీనివాస్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నిజామాబాద్ బైపాస్ రోడ్డులోని సొంత స్థలంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు డీఎస్ పెద్ద కుమారుడు, నిజామాబాద్ మాజీ మేయర్ సంజయ్ తెలిపారు. డీఎస్ అంత్యక్రియల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. నిజామాబాద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రానున్నారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వ్యయం పెంపు

**నిబంధనలకు విరుద్ధంగా అనుమతులపై సిఎం ఆగ్రహం**

**మౌఖిక ఆదేశాలతో ఎలా పెంచుతారని రేవంత్ ప్రశ్న**

**గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశం**

**వరంగల్,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం విషయంలో ఇష్టారీతిన అంచనా వ్యయం పెంచడంపై అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ.1100 కోట్లున్న అంచనా వ్యయాన్ని రూ.1726 కోట్లకు ఎలా పెంచారని సీఎం ప్రశ్నించారు. కేవలం మౌఖిక ఆదేశాలతో రూ.626 కోట్ల వ్యయం ఎలా పెంచుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచడమేంటని ఫైరయ్యారు. నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాల్సిందేనని నిర్మాణ సంస్థకు తేల్చి చెప్పారు. హైదరాబాద్‌తో పాటు సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సీఎం సూచించారు. ఆస్పత్రి విసయంలో మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచడమేంటని ఆయన మండిపడ్డారు. నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాల్సిందేనని నిర్మాణ సంస్థకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు.అయితే.. ఇదిలా ఉంటే.. వరంగల్ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. హైదరాబాద్ తో సమానంగా వరంగల్ ను అభివృద్ధి చేయాలన్న సీఎం.. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని, వరంగల్ నగర అభివృద్ధిపై ఇకనుంచి ప్రతీ 20రోజులకోసారి ఇంచార్జ్ మంత్రి సమీక్ష నిర్వహించాలని, నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ తెలిపారు. వరంగల్ లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.

## శ్రీచైతన్య హాస్టల్లో కాలం చెల్లిన ఆహార పదార్థాలు

**తనిఖల్లో ఆశ్చర్య పోయిన అధికారులు**

**జగిత్యాల,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీ చైతన్య స్కూల్ హాస్టల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేపట్టారు. తనిఖీలు చేసిన అధికారులు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. హాస్టల్ లో పిల్లలకు వడ్డించే వస్తువులు కాలం చెల్లినవిగా గుర్తించారు. పాల ప్యాకెట్ నుండి నిల్వ ఉంచే పదార్థాలన్ని కుళ్లినవిగా నిర్ధారించారు. జగిత్యాల జిల్లా జాబితాపూర్ లోని శ్రీ చైతన్య స్కూల్ హాస్టల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు రైడ్ చేశారు. ఆహార పదార్దాల్లో పురుగులు,నాసిరకంగా ఉన్న పదార్థాలు వినియోగిస్తున్నారని గుర్తించారు. కాలం చెలిన వస్తువులను చెత్తలో అధికారులు పడేశారు. 3వ తరగతి నుండి 10 వ తరగతి వరకు హాస్టల్ లో వందలాది మంది విద్యార్థులు హాస్టల్లో ఉంటున్నట్టు గుర్తించారు. ఇలాంటి వస్తువులు తినడం వలన విద్యార్థులు అనారోగ్యలకు గురవుతారని అన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష తెలిపారు.

## శంషాబాద్‌లో అమెరికన్ డాలర్లు స్వాధీనం

**హైదరాబాద్,జూన్29(పీపుల్స్ మోటివేషన్) :**

శంషాబాద్ విమానాశ్రయంలో విదేశీ కరెన్సీ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఓ విదేశీ ప్రయాణికుడి నుంచి రూ. 67.11 లక్షలు విలువైన అమెరికన్ డాలర్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సమాచారం అందుకున్న ఆఖీఎ స్లీత్‌లు దుబాయ్‌కి వెళ్లే ప్రయాణికుడిని విమానాశ్రయంలో ఆపి, బ్యాగేజీని తనిఖీ చేశారు. సదరు ప్రయాణికుడు అక్రమంగా దేశం నుంచి తరలించేందుకు ప్రయత్నిస్తున్న రూ.67,11,250కి సమానమైన అమెరికన్ డాలర్లను అధికారులు గుర్తించారు. కస్టమ్స్ చట్టం 1962 నిబంధనల ప్రకారం విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకుని, ప్రయాణికుడిని అరెస్టు చేస్తారు. . దీని వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను గుర్తించేందుకు తదుపని ఇన్వెస్టిగేషన్ కొనసాగిస్తున్నారు.

## ఢిల్లీలో వరదనీటి ప్రమాదం

**అండర్ పాస్‌ల వద్ద మునిగి వృద్దుడు, ఇద్దరు బాలల మృతి**

**న్యూఢిల్లీ,జూన్29(పీపుల్స్ మోటివేషన్) :**

దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు కూడళ్లలో ఉన్న అండర్‌పాస్‌లు నీటితో నిండాయి. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓఖ్లాలోని అండర్‌పాస్‌లో నిలిచిన నీటిలో మునిగి వృద్ధుడు మరణించాడు. మృతుడ్ని 60 ఏళ్ల దిగ్విజయ్ కుమార్ చౌదరిగా గుర్తించారు. స్కూటీ నడిపిన ఆయన అక్కడి నీటిలో పడి చనిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అలాగే ఔటర్ నార్త్ ఢిల్లీలోని సమయ్‌పూర్ బద్లీ ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం అండర్‌పాస్‌లో నీటిలో మునిగి ఇద్దరు బాలురు, మరోచోట ఇద్దరు పిల్లలు చనిపోయారు. కాగా, ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) బేస్‌మెంట్ ప్రాంతం శనివారం కూడా వరద నీటితో నిండింది. ఆపరేషన్ థియేటర్, ట్రామా సెంటర్ కూడా నీట మునిగాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ వైద్య సేవలు నిలిపివేసినట్లు ఎయిమ్స్ అధికారి తెలిపారు. అయితే విద్యుత్ పునరుద్ధరణ తర్వాత పరిస్థితి సీరియస్‌గా ఉన్న నలుగురికి శస్త్రచికిత్సలు జరిగాయని చెప్పారు. నిలిచి ఉన్న నీటిని మోటార్ పంపుల ద్వారా తోడినట్లు వెల్లడించారు.

## ఇంటర్ ప్రవేశాలు జూలై31 వరకు పొడిగింపు

**హైదరాబాద్,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ బోర్డు గడువు పొడిగించింది. జులై 31వ తేదీ వరకు ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సప్లిమెంటరీ ఫలితాల్లో పాసైన విద్యార్థుల కోసం ఫస్టియర్‌లో ప్రవేశాల గడువును పొడిగించారు. ఇక ఇంటర్‌లో ప్రవేశం తీసుకోవాలనుకునే విద్యార్థులు ఇంటర్నెట్ మార్క్స్ మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా దరఖాస్తుకు జతపరచాలి. ప్రొవిజినల్ అడ్మిషన్ పూర్తయిన తర్వాత కచ్చితంగా ఒరిజినల్ మెమోతో పాటు టీసీ సమర్పించాల్సి ఉంటుంది. ఇక ఇంటర్మీడియట్ బోర్డు చేత గుర్తింపు పొందిన కాలేజీల జాబితాను ఇంటర్మీడియట్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఆ జాబితా ఆధారంగా అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ పక్రియ

**హైదరాబాద్,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ ప్రక్రియకు సంబంధించి టీజీపీఎస్సీ కీలక ప్రకటన విడుదల చేసింది. జులై 4 నుంచి 8వ తేదీ వరకు టీజీపీఎస్సీ కార్యాలయంలో ఎంపిక చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. 4వ తేదీ నుంచి 8 వరకు ప్రతి రోజు ఉదయం 10.30 గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ పక్రియ ప్రారంభమవుతుందన్నారు. జులై 3వ తేదీ నుంచి ఆప్షన్స్‌కు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితా టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందన్నారు. గతేడాది జులై నెలలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి రాత పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షను హైదరాబాద్‌లోని రెండు కేంద్రాల్లో నిర్వహించారు. క్లాస్-ఏలో 170, క్లాస్-బీలో 15 ఉద్యోగాలకు 1,172 మంది దరఖాస్తు చేసుకొన్నారు. క్లాస్-ఏ ఉద్యోగాలకు ఉదయం పేపర్-1 పరీక్షకు 835 మంది హాజరయ్యారు. పేపర్-2ను 810 మంది రాశారు. క్లాస్-బీ ఉద్యోగాల నియామక పరీక్షకు 103 మంది హాజరయ్యారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచన

**హైదరాబాద్,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది. అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. రెండ్రోజుల పాటు తెలంగాణలో మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాలకు వర్షాల నేపథ్యంలో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు హైదరాబాద్‌లో తేలికపాటి వర్షాలకు ఛాన్స్ ఉందని తెలిపింది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం,కొత్తగూడెం, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి..ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈదురుగాలూలతో కూడిన మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది. బలమైన/ స్థిరమైన ఉపరితల గాలులు రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో వీచే అవకాశం ఉంది.అల్పపీడనం, రుతుపవనాలు చురుగ్గా మారడంతో ఉత్తర కోస్తాకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణశాఖ.. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది? మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల సూచనలు చేశారు. రానున్న రెండు రోజులు ఏపీలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ చెబుతుంది.

## తెలంగాణ సమస్యలపై గళం విప్పతా

**పెద్దపల్లికి ఎంపి గడ్డం వంశీకృష్ణ**

**పెద్దపల్లి,జూన్29(పీపుల్స్ మోటివేషన్) :**

దేశవ్యాప్తంగా నియంతృత్వ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. గత పది ఏళ్లలో ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గొంతు విప్పి మాట్లాడే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క సమస్యను పార్లమెంట్లో గట్టిగా వినిపిస్తామని చెప్పుకొచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటిసారిగా జిల్లాకు వచ్చిన గడ్డం వంశీకృష్ణకు ఘనస్వాగతం పలికారు పార్టీ నాయకులు, కార్యకర్తలు.కాక అభిమానులు. ఈ సందర్భంంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ పై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. అందరం కలిసి స్పీకర్ ను ప్రశ్నించామని దీనిపై చర్చ జరపాలని కోరామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని వెల్లడించారు. ఢిల్లీ,అయోధ్యలో బీజేపీ ప్రభుత్వం నిర్మించిన టెర్మినల్స్,అండర్ పాస్ లు రోడ్లు పలు అభివృద్ధి పనులు ఎన్నికల కంటే ముందే తాము అభివృద్ధి చేశామని గొప్పగా చెప్పుకున్నారన్నారు. ఇలాంటి జిమ్మిక్కులు వాడుకొని బీజేపీ మెజారిటీ సీట్లు సాధించిందని విమర్శించారు. కాక ఆశీర్వాదంతో పెద్దపల్లి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పిన వంశీకృష్ణ.. తన గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## జూలై 1నుంచి కాకినాడలో జనసేనాని పర్యటన

**గొల్లప్రోలులో పెషన్లు పంపిణీ యేయనున్న డిప్యూటి సిఎం**

**కాకినాడ,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

కాకినాడ జిల్లాలో పర్యటించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ షెడ్యూల్ సిద్ధం అయ్యింది. అందుకు సంబంధించిన షెడ్యూల్ విడుదల అయింది. జులై 1వ తేదీ నుంచి 3 రోజుల పాటు పవన్ కళ్యాణ్ పర్యటన ఉండబోతుందని ప్రకటించారు. తొలి రోజు గొల్లప్రోలులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.. ఆ తర్వాత పిఠాపురం జనసేన నేతలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అలాగే, జూలై 2వ తేదీన కాకినాడ కలెక్టరేట్ లో పంచాయతీరాజ్, ఇరిగేషన్, అటవీ శాఖ అధికారులతో సమీక్ష డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే, జులై 2వ తేదీన సాయంత్రం జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఇక, జులై 3న ఉదయం ఉప్పాడ కొత్తపల్లి సముద్ర ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. ఆ తర్వాత సాయంత్రం పిఠాపురంలో వారాహి కృతజ్ఞతా సభలో ఆయన ప్రసంగించనున్నారు. అయితే, ఇవాళ ( శనివారం ) పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణలోని కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించి.. మొక్కులను చెల్లించుకున్నారు. కాగా, కొండగట్టుకు వెళ్తుండగా తెలంగాణలోని బీజేపీ- జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి భంగపాటు తప్పదు

**జార్ఖండ్‌లో పూర్తిగా తుడిచిపెట్టుకు పోవడం ఖాయం**

**మాజీ సిఎం హేమంత్ సోరేన్ జోస్యం**



**రాంచీ,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ పూర్తిగా తుడిచి పెట్టుకు పోతుందని ఝార్ఖండ్ ముక్తి మోర్చ నేత, మాజీ సీఎం హేమంత్ సోరెన్ జోస్యం చెప్పారు. శనివారం ఝార్ఖండ్ రాజధాని రాంచీలో తన పార్టీ మద్దతుదారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ సీఎం హేమంత్ సోరెన్ మాట్లాడుతూ.. తమపై కుట్ర పన్నిన వారికి తగిన విధంగా సమాధానం చెబుదామని తన మద్దతుదారులకు ఆయన పిలుపు నిచ్చారు. బీజేపీని శవపేటికలో పెట్టి.. పుడ్చి పెట్టే సమయం ఆసన్నమైందన్నారు. భారతదేశంలో సామాజిక నిర్మాణాన్ని నాశనం చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందన్నారు. ఈ విషయాన్ని దేశ ప్రజలు గమనించారని తెలిపారు. అందుకే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అయితే ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ పగటి కలలు కంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్టాల్లోని అదివాసీ ముఖ్యమంత్రులను రబ్బర్ స్టాంపులుగా మార్చిందని ఆయన మండిపడ్డారు. జార్ఖండ్ అసెంబ్లీకి ఎన్నికలు అనుకున్న సమయం కంటే ముందే నిర్వహించనున్నారని చెప్పారు. అందుకు సంబంధించిన సమాచారం తన వద్ద ఉందని ఆయన పేర్కొన్నారు. అందుకు తాము సిద్దంగా ఉన్నామని హేమంత్ సోరెన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మనీ లాండరింగ్ కేసులో బీర్సా ముండా జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కొన్ని గంటలకే హేమంత్ సోరెన్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ఆ రాష్ట్రంలో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు ఈ ఏడాది జనవరి 5వ తేదీన భూ కుంభకోణం కేసులో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో జేఎంఎం నేత, మాజీ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో దాదాపు 5 నెలలుగా ఆయన బిర్సా ముండా జైల్లో ఉన్నారు. ఆ క్రమంలో పలుమార్లు తనకు మధ్యంతర బెయిల్ మంజురు చేయాలంటూ పలు కోర్టులను ఆయన ఆశ్రయించారు. కానీ ఆయనకు బెయిల్ మాత్రం లభించలేదు. అయితే ఝార్ఖండ్ హైకోర్ట్ హేమంత్ సోరెన్‌కు శుక్రవారం ఉదయం బెయిల్ మంజూరు చేసింది. దీంతో నిన్న ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఇంకోవైపు ఝార్ఖండ్‌లో మొత్తం 18 లోక్‌సభ స్థానాలున్నాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలు గెలుచుకోంది. సోరెన్ పార్టీ జేఎంఎం మూడు ఎంపీ స్థానాలు, కాంగ్రెస్ రెండు, ఏజేఎస్‌యూ ఒక్క ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఇక ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివరలో హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతోపాటు జరగనున్న సంగతి తెలిసిందే.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । జూన్ । 30 । 2024



# కర్నూల్ నగరంలో శాశ్వత నీటి పరిష్కారం కొరకు ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందించండి





**కెసి కెనాల్‌లో పెండింగ్‌లో ఉన్న గుర్రపు డెక్కలను వెంటనే తొలిగించే విధంగా చర్యలు చేపట్టండి**

**నగరంలో సీజనల్ వ్యాధులు రాకుండా హైపో ద్రవం స్ప్రే చేయించే విధంగా చర్యలు చేపడతాం**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం & ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి. భరత్**

**కర్నూలు, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

కర్నూల్ నగరంలో శాశ్వత నీటి పరిష్కారం కొరకు ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందించడంతో పాటు కెసి కెనాల్‌లో పెండింగ్‌లో ఉన్న గుర్రపు డెక్కలను వెంటనే తొలిగించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం&ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి. భరత్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. శని వారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అంశాల పై సంబంధిత అధికా రులతో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టి.జి భరత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ కర్నూలు అసెంబ్లీ నియోజక వర్గంలోని ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్త కుండా శాశ్వత నీటి పరిష్కారం కొరకు ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందించాలని ఇరిగేషన్ ఎస్ఈ ని మంత్రి ఆదేశిం చారు. రానున్న రోజుల్లో కర్నూలు జిల్లాకు సంబంధించిన ఇరిగేషన్ ప్రాజెక్టు అంశాల మీద వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఎంఎల్ఏ లతో సమావేశం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. హంద్రీ నది, కె సి కెనాల్ లో గుర్రపు డెక్కలు పెరగడంతో దోమల సమస్య ఎక్కువగా ఉందని వాటి ద్వారా విష జ్వరా లు(డెంగ్యూ), సీజనల్ వ్యాధులు లాంటివి వచ్చే అవకాశం ఉన్నందున వెంటనే కె సి కెనాల్ లో పెండింగ్ లో ఉన్న గుర్రపు డెక్కలను తీసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.. హంద్రీ నదిలో ఉన్న గుర్రపు డెక్కలను కూడా వెంటనే తీసివేయడానికి మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.. నగరంలో సీజనల్ వ్యాధులు రాకుండా హైపో ద్రవం స్ప్రే చేయించే విధంగా మునిసిపల్ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : పిఎస్ఎఫ్

**నంద్యాల, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా జీవో నెంబర్ 1 ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకంగా కమర్షియల్ కాంప్లెక్స్ లో మరియు రేకుల షెడ్లలో , గుర్తింపు లేకుండా నడుపుతున్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని . నంద్యాల జిల్లా విద్యాశాఖ కార్యాలయం నందు జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి కి ప్రగతిశీల విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డక్క కుమార్, మధు కిరణ్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని ఉన్నటువంటి ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పాఠ్యపుస్తకాల వ్యాపారానికి తెర లేపరు. అనివారన్నారు అదేవిధంగా నంద్యాల పట్టణంలో మరియు జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతులు లేకపోయినా నడుపుతున్నారు అదేవిధంగా మౌలిక వసతులు కల్పించకుండా కమర్షియల్ కాంప్లెక్స్ రేకుల షెడ్లలో అధిక ఫీజులు చేస్తూ స్కూల్ వాహనాలకు కిటికీల



గల డ్రిల్లింగ్ లేకుండా మరియు ఫిట్నెస్ లేకుండా నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో మాడుతున్నటువంటి విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం . అదే నేపథ్యంలో ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యార్థుల తల్లితండ్రులకు పాఠ్య పుస్తకాలు కొనాలి అని ఆదేశాలు జారీ చేస్తున్నరు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా యదేచ్ఛగా పాఠ్య పుస్తకాల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ప్రైవేట్ విద్యా సంస్థలు సాగిస్తున్నారు . అదేవిధంగా పాఠ్య పుస్తకాల అమ్మకాల పేరుతో వేలవేల డబ్బులు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నారు. జీవో 1 ప్రకారం పాఠశాల ఆవరణలో స్టేషనరీ, షూస్,టై%%బెల్ట్ అమ్మకూడదు. కానీ నంద్యాల జిల్లా వ్యాప్తంగా కొన్ని పాఠశాలలు 1-5 కౌంటర్లు పెట్టి నర్సరీ విద్యార్థుల పుస్తకాలు 3,000 నుంచి 10,000 వరకు అమ్ముతున్నారు అంటే పెద విద్యార్థుల తల్లి తండ్రులు ఎలా కొనుగోలు చేస్తారు అని ప్రశ్నించారు. 3 నుంచి 10 వరకు విద్యార్థుల పుస్తకాలు 7,000-20,000 వరకు అమ్మకాలు జరుపుతున్నారు. పాఠ్య పుస్తకాలపై ఒక ధర ఉంటే అమ్మకాలు మాత్రం మరో ధరకు అమ్మకాలు జరుపుతున్నారు. కార్పొరేట్ విద్యసంస్థలు గత విద్యా సంవత్సరం నుంచే వ్యాపారం మొదలు పెట్టారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకొని - ప్రగతిశీల విద్యార్థి సమాఖ్య గా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పిఎస్ఎఫ్ నాయకులు మహేష్ , రమేష్ పాల్గొన్నారు.

# కాకినాడలో 8, 9, 10 తేదీలలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్**

**దేవనకొండ, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

కాకినాడలో జులై 8,9,10 తేదీలలో జరుగుతున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక,రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థుల చేతుల మీదగా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయాల పైన మరియు ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని తెలిపారు. కేవలం చదివే కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ సమాజంలో విద్యావ్యవస్థలో జరుగుతున్నటువంటి అవినీతిని వెలికితీయడానికి, అవినీతి అక్రమాల పైన పోరాటాలు చేయడానికి ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులపై విద్యార్థులలో చైతన్యం నింపడానికి విద్యార్థుల శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని



పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల దృష్టిని ఆలోచించి తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ప్రస్తుతం అధికారంలోకి రావడంతో విద్యార్థుల హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. డిగ్రీ ప్రవేశాలను ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్ విధానంలో కొనసాగించాలని పేర్కొన్నారు. పీజీ విద్యార్థులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షను రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 5045 పోస్టులను భర్తీ చేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెన మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. కాకినాడలో జరుగుతున్న శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్,మండల నాయకులు సురేంద్ర, శశి, మహేష్,రాము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల జీవితాలు బాగుండాలి

**అహోబిలేశ్వరా మీరే మాకు దిక్కు స్వామి**

**నలుగురికి పనులు కల్పించే కాంట్రాక్టర్లు బాగుండాలని ఆలయంలో పూజలు చేసినా శెట్టి విజయ్ కుమార్, కాంట్రాక్టర్ల బృందం**



**ఆళ్లగడ్డ, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

కాంట్రాక్టర్ల జీవితాలు బాగుండాలని ఎగువ అహోబిలం నరసింహస్వామి వారి ఆలయంలో సబ్కా (స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్) ప్రెసిడెంట్ శెట్టి విజయకుమార్ గారి ఆధ్వర్యంలో స్టేట్ కో ఆర్డినేటర్ శివకుమార్,ట్రెజరర్ అప్పారావు,కర్నూలు ఉమ్మడి జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు, తదితరులు పూజలు చేశారు. ఈ సందర్భంగా శెట్టి విజయ్ కుమార్, సబ్కా అసోసియేషన్ కాంట్రాక్టర్స్ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు చెల్లింపులు లేక ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడటమే కాకుండా నలబై మంది కి పైగా సహచర కాంట్రాక్టర్లను కోల్పోవడం జరిగిందన్నారు. అలాగే నాడు ఎందరికో ఉపాధి కల్పించిన కాంట్రాక్టర్లు నేడు ఉపాధి ని కూడా కాంట్రాక్టర్స్ కోల్పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల అందరి జీవితాలలో చీకట్లు పోయి వెలుగులు నిండాలని భవిష్యత్తులో ఏ కాంట్రాక్టరు కూడా ఆర్థిక ఇబ్బందులతో చనిపోయే పరిస్థితి రాకూడదని కోరుతూ ఎగువ అహోబిలంలో స్వామివారికి పూజలు చేసినట్లు చెప్పారు. నలుగురికి పనులు కల్పించే కాంట్రాక్టర్లు బాగుండాలని ఆలయంలో పూజలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఆఫీసు సెక్రటరీ వెంకట్రావు, గుంటూరు ప్రకాశం సబ్కా ప్రెసిడెంట్ కొండా రమేష్,మండవ సాయి, క్రిష్ణా రావు, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం

**నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు**

**హైదరాబాద్,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. సాయిచంద్‌కు కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి, బీఆర్ఎస్ పార్టీకి అందించిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ మలివిడత ఉద్యమంలో ఆటాపాటా తీసుకొచ్చిన చైతన్యం అంతాఇంతా కాదు. పాట లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదు. అయితే ఆ ఉద్యమానికే గొంతుకగా నిలిచిందో స్వరం. తెలంగాణ పల్లెలను ఏకం చేసి ఉద్యమం వైపు మళ్లించిన 'ధూం ధాం'లో గర్జించిందీ ఆ స్వరమే. పదునైన ఆ కంఠం ఓ ఉప్పెనగా మారి పరమశివున్నే ప్రశ్నించింది. గజ్జె కట్టి ఆడిపాడి.. ఢిల్లీ పీఠాన్నే కదిలించింది. ఆ స్వరం ఎవరిదో కాదు, మలి దశ ఉద్యమంలో నాలుగున్నర కోట్ల ప్రజల్లో ఉద్యమ కాంక్షను రగిలించిన సాయిచంద్‌ది. విద్యార్థి ఉద్యమమైనా, సామాజిక చైతన్య వేదిక అయినా, మలి దశ ఉద్యమమైనా.. వేదిక ఏదైనా సరే పాటే సాయిచంద్ ఆయుధం. ఆయన పాటందుకుంటే ప్రత్యర్థుల గుండెల్లో ప్రశ్నల సునామీ పుట్టేది. 'మేం చెప్పులు కుట్టనిదే మీ కాలు బయటకెళ్లదు.. మా డప్పులు లేనిది మీ శవం కాటికెళ్లదు.. ఎవ్వడు జెప్పిండుర మేం తక్కువ జాతోల్లం

అని' అంటూ సమాజంలో జరుగుతున్న దురాచారాలపై ఆయుధం ఎక్కుపెట్టిన సాయిచంద్ సామాజిక చైతన్యాన్ని రగిలించారు. అంతేకాదు, 'రాతిబొమ్మల్లోన కొలువైన శివుడా రక్తబంధం విలువ నీకు తెలవదురా' అంటూ నాడు ఉద్యమంలో ఆయన పాడిన పాట యావత్ తెలంగాణను ఉద్యమం దిశగా నడిపించింది. నాడు ఉద్యమ రథసారథి కేసీఆర్ ఎక్కడికెళ్లినా అక్కడికి సాయిచంద్ వెళ్లేవారు. ధూం ధాంలో కాలికి గజ్జె కట్టి ఆడిపాడే సాయిచంద్ అందరిలో తన ఆటపాటతో ఉద్యమ కాంక్షను రగిలించేవారు. అతడు పాట పాడితే సబ్బండవర్గాలు లయబద్ధంగా ఆడేవి. అతడు గజ్జె కట్టి ఆడితే ముల్లోకాలు ఊగేవి. అతడి గొంతులో అంతటి మాధుర్యం ఉండేది. అతని ఆటలో ఎంతటి మహత్తు ఉందో తెలియదు కానీ, ఊరూవాడా సయ్యాటలాడేవి. ధూం ధాం, అలయ్ బలయ్.. వేదిక ఏదైనా ఉండనీ, అక్కడ సాయిచంద్ ఉండాల్సిందే. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తనదైన శైలిలో పాట ద్వారా ప్రజలకు చాటిచెప్పిన సాయిచంద్.. తెలంగాణ ఎందుకు రావాలో ఘంటాపథంగా వివరించేవారు. అసలు ఒక్క మాటలో చెప్పాలంటే నాటి ఉద్యమానికి పాటలతో ఊపిరులూదారు. తెలంగాణ సమాజాన్ని జాగృతపరిచారు. మహోన్నతమైన బాధ్యతను తలకెత్తుకొని గానమై గర్జించారు.

# శ్రీవారి లడ్డు నాణ్యత మరింత పెంచండి

**తిరుపతి,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీవారి లడ్డు ప్రసాదాలు మరింత రుచిగా, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో జె. శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో శనివారం ఈవో కార్యాలయంలో టీటీడీ అధికారులు, డైరీ నిపుణులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, మరింత నాణ్యమైన నెయ్యిని ఎలా కొనుగోలు చేయాలి, కొనుగోలు చేసిన నెయ్యిని ప్రస్తుతం పరీక్షిస్తున్న విధంగా కాకుండా మరింత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎలా పరీక్షించాలి తదితర అంశాలపై, అందుకు తీసుకోవలసిన మార్పులను తెలియజేయాలని ఆయన నిపుణులను కోరారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# హామీల అమలుకు కృషి

### జిల్లా, రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం - ఎన్ఎండీ ఫరూక్





**నంద్యాల, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా కార్యాలయం నందు జరిగిన ముఖ్య నాయకుల పత్రిక సమావేశంలో రాష్ట్ర న్యాయశాఖ మైనారిటీ మంత్రివర్యులు ఎన్ఎండీ ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారంగా ఒకటో తేదినే లబ్ధిదారుల ఇంటి వద్దకే సచివాలయ ఉద్యోగుల చేత పెంచిన 4000 రూపాయలను ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందేలా చేస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో 2 వేల నుంచి 3 వేలకు పింఛన్ అంటూ ప్రజలను మభ్యపెట్టి గెలిచిన తర్వాత వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందన్నారు.కానీ చంద్రబాబు నాయుడు మాత్రం గెలిచిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేల రూపాయలకు పెంచుతూ బకాయిలతో సహా జులై నెల 1వ తేదిన ఇంటి వద్దకే 7 వేల రూపాయలను అందిస్తూన్నామన్నారు. అలాగే నంద్యాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అదే విధంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా త్రాగునీటి సమస్యలు లేకుండా 150 ఎకరాల్లో మరో %బూా% ట్యాంక్ నిర్మిస్తామని తెలిపారు. గత పాలకులు ఈ స్థలాన్ని కాజేయాలనీ చుస్తే ప్రజలు ఎదురుతిరిగారని గుర్తుచేసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వం 13.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని, వాటికీ వడ్డీలు కడుతూ రాష్ట్రాన్ని సక్రమమైనా దారిలో పెట్టాలంటే అది తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలు కూటమికి భారీ మెజారిటీతో గెలిపించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వ హయాంలో చేసిన అరాచకాలను వెలికి తీస్తామని ఎవ్వరిని ఉపేక్షించేది లేదని చట్టానికి విరుద్ధంగా పని చేసిన అధికారుల పై ఎట్టి పరిస్థితుల్లోనూ చర్యలు ఉంటాయని తెలియజేస్తూ తెలుగుదేశం కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, టీడీపీ నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలు కోట్ల విజయభాస్కర్ రెడ్డి, బుడ్డా రాజశేఖరరెడ్డి,గౌరు చరిత రెడ్డి, భూమా అఖిల ప్రియ, జయసూర్య %ఛ% తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి అవసరమైన నగదును బ్యాంకుల నుండి విత్ డ్రా చేసుకునేలా చర్యలు తీసుకోవాలి






### జూలై 1వ తేది ఉ.6.గం.లకు పెన్షన్ పంపిణీ ప్రారంభించేలా చర్యలు చేపట్టండి
### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్

**కర్నూలు, జూన్, 29 (పీపుల్స్ మోటివేషన్):**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కు సంబంధించి అవసరమైన నగదును బ్యాంకుల నుంచి విత్ డ్రా చేసుకొని పంపిణీకి సిద్ధంగా ఉంచుకోవడంతో పాటు జూలై 1వ తేది ఉ.6.గం.ల నుండి పెన్షన్ పంపిణీ ప్రారంభించి అదే రోజే పెన్షన్ పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లను అదేశించారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా ఎఫ్పిఎస్ బయోమెట్రిక్ యంత్రాల ద్వారా బయోమెట్రిక్ వేసిన నగదు పంపిణీ చేసేందుకు సదరు బయోమెట్రిక్ యంత్రాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పెన్షన్ పంపిణీ వ్యవస్థను పూర్తి స్థాయిలో మ్యాపింగ్ చేయాలన్నారు. అదే విధంగా పెన్షన్ పంపిణీ కోసం నూతనంగా పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ యాప్ ను రూపొందించడం జరిగిందని సదరు యాప్ ను అందరూ ఎంపిడిఓలు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. బ్యాంకుల నుండి బ్యాంకుల బ్రాంచులకు నగదు విత్ డ్రా చేసుకొని పెన్షన్ దారులకు పంపిణీ చేసే వరకు జిల్లా కలెక్టర్లు పరిశీలిస్తూ ఉండాలన్నారు. పెన్షన్ పంపిణీ సమయంలో పెన్షన్ దారులకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి లేఖను కూడా పెన్షన్ దారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ జూలై 1వ తేది ఉ.6.గం.ల నుంచి ప్రారంభించి అదే రోజే పెన్షన్ పంపిణీ పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న మొట్టమొదటి కార్యక్రమం కాబట్టి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరిస్తూ పెన్షన్ పంపిణీకి అవసరమైన 167 కోట్ల నగదును డ్రా చేసుకొని పంపిణీకి సిద్ధంగా ఉంచుకోవడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ పై ఎక్కడ నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ జూలై 1వ తేది ఉ.6.గం.లకు పెన్షన్ పంపిణీ ప్రక్రియను ప్రారంభించి వంద శాతం సజావుగా పూర్తి చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా పెన్షన్ నగదుతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి గారి లేఖను లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఆర్డిఎ పిడి సలీం బాషా, ఎల్డిఎం రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలి

### టిడ్కో గృహాలలో మౌలిక వసతులు కల్పించండి
### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి భరత్





**కర్నూలు, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండడంతో పాటు కర్నూల్ నగర సమీపంలోని జగన్నాథ గట్టుపై వున్న టిడ్కో గృహాలలో మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి భరత్ ఆదేశించారు. శనివారం ప్రభుత్వ అతిథి గృహంలో టిడ్కో మరియు శానిటేషన్ కు సంబంధించిన అధికారులతో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి భరత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కర్నూలు నగరంలోని వీధుల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా చేపట్టాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ అతిథిగృహంలో శానిటేషన్ అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. డ్రైనేజీలు శుభ్రం చేయడం, చెత్త సేకరణపై చర్చించారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా కాల్వలు శుభ్రం చేయాలన్నారు. తమ ఫ్యాక్టరీ నుండి ఉచితంగా అందజేస్తున్న హైపో ద్రావణాన్ని తీసుకొని వీధుల్లో పిచికారీ చేయాలని ఆదేశించారు. ఏ రోజు ఎక్కడెక్కడ హైపో ద్రావణం పిచికారీ చేస్తున్నారో డైలీ రిపోర్టు ఇవ్వాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పారిశుధ్య పనులు సక్రమంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్య విభాగంలో సరైన సిబ్బంది లేకపోవడం, ఆర్థిక వనరుల కొరత ఉందన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడతానని, అవసరం అయితే మున్సిపల్ శాఖ మంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని మంత్రి టి.జి భరత్ తెలిపారు. కర్నూలు నగర సమీపంలోని జగన్నాథ గట్టుపై 10 వేల టిడ్కో గృహాలు మంజూరైనాయని ఈ గృహాల కొరకు అర్హులైన వారి వివరాలను వార్డువైజుగా లిస్ట్ తయారు చేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. గృహాలు పూర్తికావడానికి ఇంకా ఎంత నిధులు అవసరమని మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలు గృహాల్లో నివసించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, మునిసిపల్ ఎంహెచ్ఓ విశ్వేశ్వర రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



స్థానిక జిల్లా కోర్టు కార్యాలయంలో కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.శ్రీనివాస రావు ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.




స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ



నూతన కర్నూలు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి.రంజిత్ భాషా ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన పాణ్యం శాసనసభ్యులు గౌరిచరిత రెడ్డి



నూతన కర్నూలు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి.రంజిత్ భాషా ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన నందికొట్కూరు శాసనసభ్యులు జి.జయసూర్య



నూతన కర్నూలు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి.రంజిత్ భాషా ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన నంద్యాల జిల్లా టీడీపీ నాయకులు మల్లెల రాజశేఖర్.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । జూన్ । 30 । 2024



## మండల అభివృద్ధికి సహకరించండి..

**జనసేన వీర మహిళ సరోజ**




**దేవనకొండ, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండల అభివృద్ధికి సహకరించమని జన సేన వీర మహిళ అధ్యక్షురాలు సరోజ శనివారం పరిశ్రమ శాఖ మంత్రి టీజీ భరత్ ను కర్నూల్ లో తన సొంత కార్యాలయంలో మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛం ఇచ్చి కోరారు. దేవనకొండ మండలంలో 44 గ్రామాలు ఉన్నాయని జిల్లాలోని అతిపెద్ద మండలమని, ఈ మండలంలో గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజ్, సాగునీరు సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి టీజీ భారత్ కు వెల్లడించారు. మండలంలో అనేక అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నాయన్నారు సిసి రోడ్లు, మంచినీటి సౌకర్యం తదితర అభివృద్ధి కార్యక్రమాలు కాంట్రాక్టర్లకు గత ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో మధ్యలోనే పనులు నిలిపివేశారని దీనిపైన దృష్టి ఉంచి ఆగిపోయిన పనులను పునరుత్త్వం చేసి అభివృద్ధికి పాటు పడాలని కోరింది.

## పెన్షన్ల పంపిణీలో ప్రతి నాయకుడు పాల్గొనాలి

**దేవనకొండ, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**



జూలై 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి నాయకుడు సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలి. అని టిడిపి సీనియర్ నాయకులు మలకన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవ్వా తాతల ఫించన్ సొమ్మును కమీషన్ల కక్కుర్తితో కాంట్రాక్టర్లకు దోచిపెట్టి జగన్‌రెడ్డి శవరాజకీయాలకు తెరలేపాడని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాల సిబ్బందితో పింఛన్ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. జూలై ఒకటో తేదీన సామాజిక భద్రత పింఛన్ల పంపిణీకి సిద్ధంగా ఉన్నామని జిల్లాలో మొత్తం 2, 35, 477 మంది పింఛన్ దారులకు మొత్తం 160. 53 కోట్ల మొత్తాన్ని అందించనున్నట్లు తెలిపారు.

## పోలవరాన్ని అందరూ కలసి దెబ్బతీసారు

**బిజెపి, టిడిపి, వైసిపిలపై షర్మిల విమర్శలు**

**అమరావతి,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**



పోలవరం ప్రాజెక్ట్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల షాకింగ్ కామెంట్స్ చేశారు. కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్నట్లుగా పోలవరం విధ్వంసానికి అసలు కారకులు బీజేపీ, టీడీపీ ,వైసీపీ పార్టీలే కారణమని ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్ కట్టి 28లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వడం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆశయమని గుర్తుచేశారు. ట్విట్టర్ వేదికగా ఎన్డీఏ ప్రభుత్వం, మాజీ సీఎం జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. పంతాలు పట్టింపులకు పోయి జీవనాడిపై ఇన్నాళ్లు జరిగింది రాజకీయ దాడి తప్ప మరొకటి కాదని విమర్శించారు. విభజన సమయంలో పోలవరానికి కాంగ్రెస్ జాతీయ హోదా ఇస్తే... మోదీ సర్కార్ ఆ బాధ్యత పదేళ్లు విస్మరించి నిధులు ఇవ్వకుండా సవతి తల్లి ప్రేమ చూపించిందని మండిపడ్డారు. కేంద్రం కట్టాల్సిన ప్రాజెక్ట్‌ను తానే కడతానని చెప్పి పోలవరం, సోమవారం అంటూ హడావిడి తప్ప చంద్రబాబు మొదటి ఐదేళ్లలో చేసింది శూన్యం. రివర్స్ టెండరింగ్ పేరుతో మాజీ సీఎం జగన్ అంచనా వ్యయం పెంచాడే తప్పా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. రూ.10 వేల కోట్లతో కాంగ్రెస్ హయాంలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసి... అక్షరాల 76 వేల కోట్లు పెంచారు. ప్రాజెక్ట్ కట్టాలంటే మరో ఐదేళ్లు పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. కేంద్రాన్ని శాసించే అధికారం మీ దగ్గరుంది కాబట్టి త్వరగా పూర్తి చేయాలి. పూర్తి స్థాయి నిధులు తెచ్చి,రాష్ట్రంపై ఆర్థిక భారం పడకుండా చూడాలి. పోలవరం త్వరగా పూర్తి చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

# ప్రభుత్వాసుపత్రిలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరిస్తాం






**ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులతో మాట్లాడిన టి.జి భరత్**

**పలు విభాగాలు పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సూపరింటెండెంట్‌కు ఆదేశాలు**

**కర్నూలు, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

కర్నూలు సర్వజన వైద్యశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ప్రభుత్వ వైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అత్యవసర విభాగంతో పాటు దయాగ్నోస్టిక్ బ్లాక్, చిన్నపిల్లల విభాగం, ప్రసూతి విభాగాలను పరిశీలించారు. అక్కడున్న రోగులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రధానంగా విద్యుత్ కోతలు ఎక్కువగా ఉన్నాయని తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఎస్.ఈ, ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడినట్లు చెప్పారు. విద్యుత్ కోతలు లేకుండా ఉండేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ అద్వానంగా ఉందని, చెత్త బుట్టలు ఏర్పాటుచేసి అంటువ్యాధులు రాకుండా పిచికారీ చేయాలని సూచించారు. ఇక చిన్న పిల్లల ఐసీయూ విభాగంలో గత ఐదేళ్లుగా ఏసీలు పనిచేయడం లేదన్నారు. ఇంతదారుణమైన పరిస్థితులు ఉన్నప్పటికీ ఇన్నాళ్లూ పరిపాలించిన నాయకులు ఏం చేశారో తెలియడం లేదన్నారు. రోగులకు మంచినీరు అందించాలన్న ఉద్దేశంతో తమ టిజివి సంస్థల తరుపున ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుచేశామని, అయితే నిర్వహణ లేక రోగులకు నీరు అందడం లేదన్నారు. తమ సిబ్బంది వచ్చి మినరల్ వాటర్ ప్లాంట్స్ ఎందుకు పనిచేయడం లేదో పరిశీలించి ఏం చేయాలన్న దానిపై ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు నివేదిక అందిస్తారన్నారు. ఉమ్మడి జిల్లాతో పాటు తెలంగాణ నుంచి సైతం పెద్ద సంఖ్యలో రోగులు తరలివస్తున్న ఈ ఆసుపత్రిలో పేరుకుపోయిన సమస్యలు ఒక్కొక్కటిగా తీరుస్తామని మంత్రి టి.జి భరత్ తెలిపారు. అంతకుముందు ఎక్స్‌రే విభాగంలో వారం రోజులుగా ఎక్స్‌రే మిషన్ పనిచేయడం లేదని మంత్రి టి.జి భరత్‌తో రోగులు సమస్యలు మొరపెట్టుకున్నారు. విద్యుత్ వైర్లను ఎలుకలు కొరికివేయడం వల్ల పదేపదే విద్యుత్ సమస్య తలెత్తుతుందని సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఎలుకల నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దయాగ్నోస్టిక్ బ్లాక్‌లో కాంట్రాస్ట్ సి.టి స్కాన్‌లు రోజుకు 5 మాత్రమే చేస్తున్నారని రోగులు చెప్పారు. గత కొన్ని రోజుల నుండి ఎన్ని సిటి స్కాన్‌లు చేస్తున్నారని మంత్రి రికార్డులను పరిశీలించారు. ఎక్కువ కాంట్రాస్ట్ సి.టి స్కాన్‌లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోగులు కూర్చునేందుకు కుర్చీలు సైతం పాడై ఉండటంతో వెంటనే వీటిని మార్చాలని చెప్పారు. చిన్నపిల్లల విభాగం అపరిశుభ్రంగా ఉండటంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటేషన్ సిబ్బందితో మాట్లాడి చెత్తబుట్టలు ఏర్పాటుచేసి వ్యర్థాలు బయటపడేయకుండా చూడాలన్నారు. త్రాగునీరు దొరకడం లేదని రోగులు వాపోయారు. సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. వీరి వెంట హాస్పిటల్ సూపరిండెంట్ ప్రభాకర్ రెడ్డి, ఏపీఎంఐఎస్డీసీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎయూ విసి, రిజిస్ట్రార్‌ల రాజీనామా

**వారి అక్రమాలపై విచారణకు విద్యార్థుల డిమాండ్**

**క్యాంపస్‌లో పర్యటించిన ఎంపి సిఎం రమేశ్, ఎమ్మెల్యే గంటా**

**విశాఖపట్నం,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

ఏయూలో చాలా అక్రమాలు, అన్యాయాలు జరిగాయని అనకాపల్లి ఎంపీ

సీఎం రమేష్ తెలిపారు. విసి ప్రసాద్ రెడ్డి రాజీనామా చేసినా వదిలేది లేదని, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి, రిజిస్టర్ జేమ్స్ స్టీఫెన్ రాజీనామాలతో యూనివర్సిటీలో విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. వైసీపీ సమయంలో చేసిన అక్రమాలపై, చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు డిమాండ్ చేశారు. శనివారం ఏయూలో ఎంపీ సీఎం రమేష్, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి వంశీకృష్ణ యాదవ్ రాజీనామాలతో యూనివర్సిటీలో పర్యటించారు. ఉద్యోగులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. న్యాయపరమైన విచారణ చేయిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయంలో రాజకీయాలు ఉండకూడదని అన్నారు. విశ్వవిద్యాలయంలో రాజకీయ నాయకుల విగ్రహాలు ఉండకూడదన్నారు. అధ్యాపకులు,విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకోని ముందుకు వెళ్తామని ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా స్పెషల్ ఎగ్జామ్స్ నిర్వహించారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఏయూలో ప్రసాద్ రెడ్డి అనేక అవకతవకలకు పాల్పడ్డారన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రసాద్ రెడ్డి వలన ఇబ్బందులకు గురైన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఏయూకు పూర్వవైభవం తీసుకువస్తామని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## అభివృద్ధి పనుల కోసం మంత్రిని కలిసిన ప్రజాప్రతినిధి

జనగామ : హైదరాబాద్ లోని తన నివాసంలో రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని జనగాం నియోజకవర్గం దూలిమిట్ట మండలం ఎంపిటిసి సభ్యురాలు ఇస్లావత్ నమ్మకు కల్సి తమ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. శనివారం తమ గ్రామస్తులతో కల్సిన ఆమె కొండాపూర్, హనుమతండ, దుబ్బతండా, రెడ్యానాయక్ తండ, కూటిగల్ గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులు అలాగే హనుమతండలో వోల్టేజి ప్రాబ్లం తీర్చేందుకు సబ్ స్టేషన్ నిర్మాణం చేయాలన్నారు.

## ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ

**1ననే 90శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి**

**బ్యాంకుల నుంచి ముందే నగదు తెప్పించుకోవాలి**

**కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**

**అమరావతి,జూన్29(పీపుల్స్ మోటివేషన్):**

జులై ఒకటో తేదీనే 90 శాతం పింఛన్లు పంపిణీ చేయాలని ఏపీ సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విజయవాడలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'జులై 1న 65,18,496 మందికి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేయాలి. ఇందుకోసం రూ.4,399.89 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. పింఛన్ల పంపిణీ నిమిత్తం ఇతర ప్రభుత్వ విభాగాల సేవలను వినియోగించుకునేందుకు జిల్లా కలెక్టర్లు ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలి. సోమవారం ఉదయం 6 గంటల కల్లా పింఛన్ల పంపిణీ ప్రారంభం కావాలి. జులై 1న 90 శాతానికి పైగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి. ప్రభుత్వం బ్యాంకులకు విడుదల చేసిన మొత్తాన్ని శనివారం రాత్రిలోగా అధికారులు విత్ డ్రా చేసుకోవాలి. ఏ బ్యాంకులోనైనా డబ్బులు శనివారం రాత్రి కల్లా ఇవ్వలేకుంటే.. అలాంటి బ్యాంకులు ఆదివారం తెరిచి సంబంధిత పింఛన్ల మొత్తాన్ని అందజేయాలని బ్యాంకు అధికారులకు సీఎస్ నీరభ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీపై సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్లతో శనివారం సీఎస్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పెన్షన్లకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. జూలై 1వ తేదీన 65 లక్షల 18వేల 496 మందికి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటి ఫించన్లు పంపిణీ చేయనున్నారు. పంపిణీకి సంబంధించి రూ.4 వేల 399.89 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఫించన్ల పంపిణీకి ఇతర ఫంక్షనరీల సేవలను కూడా వినియోగించుకునేందుకు జిల్లా కలెక్టర్లు ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఫించన్లు పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు గంట గంటకూ పర్యవేక్షించాలని ఆదేశించారు. సోమవారం ఉదయం 6గంటలకు పింఛన్లు పంపిణీ ప్రారంభం కావాలని సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# తెలంగాణలో అంతా అమ్మదయానే

**హైదరాబాద్, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి సూపర్ పవర్‌పై పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. ఇన్‌చార్జిగా పార్టీ వ్యవహారాలన్నీ ఆమె కనుసన్నల్లో జరుగుతున్నట్లే ప్రభుత్వంలోనూ ఆమె జోక్యం చేసుకోవడంపై స్వపక్షం నుంచే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పార్టీలో నయా పవర్ సెంటర్‌గా మారిన దీప్‌దాస్ మున్షీ మెప్పు కోసం నేతలంతా పడరాని పాట్లు పడుతున్నారు. ఆమె అనుగ్రహం ఉంటే చాలు పనులన్ని ఇట్టే చక్క బెట్టుకోవచ్చని నేతలు పోటీ పడుతున్నారని చెబుతున్నారు. కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం పార్టీ హైకమాండ్ ప్రతీ రాష్ట్రానికి ఇన్‌చార్జ్‌లను, సహ ఇన్‌చార్జ్‌లను నియమిస్తుంటుంది. ఇలా నియమించిన ఇన్‌చార్జ్‌లే రాష్ట్ర వ్యవహారాలను పార్టీ అధిష్టానానికి చేరవేస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే పార్టీ అధిష్టానానికి ఇన్‌చార్జులే కళ్లు, చెవులు అన్న మాట. ఇన్‌చార్జ్‌లు చెప్పిందే పార్టీ అధిష్టానం వద్ద చెల్లుబాటు అవుతుంది. అందుకే వారికి అంత ప్రియారిటీ ఉంటుంది. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో ఇన్‌చార్జి అధికారాలు చాలానే ఉంటాయి. పార్టీ వ్యవహారాల విషయంలో ఇన్‌చార్జ్ మాటకే ఎక్కువ విలువ ఉంటుందని టాక్. దీన్ని అదునుగా చేసుకొని తెలంగాణ ఇన్‌చార్జిగా దీపాదాస్ మున్షి చక్రం తిప్పుతున్నారని ప్రచారం జరుగుతోంది.రాష్ట్రంలో పార్టీ, ప్రభుత్వ పరంగా ఏ పని జరగాలన్నా ఇన్‌చార్జి అనుగ్రహం ఉంటే ఇట్టే జరిగిపోతున్నాయంటున్నారు. పార్టీలో తనకు అనుకూలంగా ఉన్న వారి పనులు చకచక జరిగేలా దీపాదాస్ మున్షీ సహకరిస్తున్నారని, ఆమెకు నచ్చకపోతే కొర్రీలు విధిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల ఎంపికపైనా ఆమె జోక్యం చేసుకున్నారని తెలుస్తోంది. దీప్‌దాస్ మున్షీ మరో పవర్ సెంటర్‌గా మారుతున్నా, రాష్ట్రంలోని ముఖ్యనేతలు సైతం ఏమీ అనలేక మౌనంగా ఉండిపోతున్నారని చెబుతున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కొందరికి పట్టుబట్టి టికెట్లు ఇప్పించారంటే అధిష్టానంలో ఆమె పరపతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని అంటున్నారు. ఇక ప్రభుత్వపరంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు సైతం దీపాదాస్ డీల్ చేసి, పరిష్కరించారని అంటున్నారు. వాస్తవానికి దీపాదాస్ మున్షికి తెలంగాణ ఇన్‌చార్జిగా పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించలేదు. కేరళ కాంగ్రెస్‌కు కూడా దీప్‌దాస్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ఇన్‌చార్జిగా మాణిక్‌రావు ఠాక్రేను తప్పించిన తర్వాత.. దీపాదాస్‌కు తెలంగాణ బాధ్యతలు అప్పగించారు. అప్పటి నుంచి ఆమె కేరళ రాష్ట్రాన్ని పట్టించుకోకుండా.. కేవలం తెలంగాణలోనే మకాం పెట్టారు. జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా ఇల్లు తీసుకొని ఇక్కడే ఉంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చిన దీప్‌దాస్ మున్షి, ఇప్పుడు ప్రతి విషయంలో జోక్యం చేసుకుంటుండటంతో పార్టీలోనే విమర్శలను ఎదుర్కొంటున్నారు.పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రభుత్వం నామినేట్ పోస్టులను భర్తీ చేయాలని భావించింది. ఆ విషయంలో దీప్‌దాస్ మున్షి జోక్యం చేసుకోవడం వల్ల పదవుల భర్తీ ఇప్పటికీ కొలిక్కి రాలేదంటున్నారు. కేబినేట్ విస్తరణ, పీసీసీ కొత్త అధ్యక్షుడి విషయంలో ఆమె ఆశీస్సులు ఉంటే పనవుతుందని%ొ% నేతలంతా ఆమె చుట్టే ప్రదర్శనలు చేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ఓ మంత్రి సైతం ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ఆశీస్సుల కోసం ఎక్కువగా ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు. ఇటీవల కొన్ని వివాదాల్లో చిక్కుకున్న మంత్రి.. అధిష్టానం అండ కోసం ఇన్‌చార్జితో ఎక్కువగా టచ్‌లో ఉంటున్నారని ప్రచారం జరుగుతోంది.మొత్తం మీద టి.కాంగ్రెస్‌లో ఇంచార్జ్ దీపాదాస్ మున్షి ఫుల్ పవర్ సెంటర్‌గా మారారన్నదే గాంధీభవన్ టాక్. ఆమె ఆశీస్సులు ఉంటే పనులు చకచక జరుగుతాయనే టాక్‌తో దీప్‌దాస్ మున్షితో పరిచయం పెంచుకోడానికి, ఆమె ఆశీస్సులు పొందడానికి నేతలు పోటీపడుతున్నారు.

## గోదావరి వరదలపై అప్రమత్తంగా ఉండాలి

**భద్రాచలం :** రానున్న వర్షాకాలం దృష్ట్యా గోదావరి నది వరదలపై ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మణుగూరు సీఐ ఎస్ సతీష్ కుమార్ కోరారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గోదావరి వరద ముంపు ప్రాంతమైన చిన్నరావిగుడం గ్రామస్థులతో శనివారం సమావేశం నిర్వహించారు. గోదావరి వరదలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, గోదావరి వరద ప్రవాహం ఉన్నప్పుడు చేపల వేటకు వెళ్లొద్దని సీఐ సూచించారు.



## అమెరికాలో ఆంధ్రులు...12.30 లక్షలు

**వాషింగ్టన్, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

అమెరికాకు వెళ్లేందుకు తెలుగు రాష్ట్రాల యువత ఆసక్తి చూపిస్తున్నారు. చదువులు, ఉద్యోగాల కోసం వారు అమెరికా వెంట పరుగులు పెడుతున్నారు. ఫలితంగా అమెరికాలో తెలుగు భాషకు ఓ పత్యేకమైన స్థానం ఏర్పడుతోంది. అమెరికా ప్రభుత్వం అధికారిక లెక్కల ప్రకారం ప్రస్తుతం అమెరికాలో తెలుగు పాపులర్ లాంగ్వేజస్‌లో ఒకటి. ప్రపంచంలోని అన్ని దేశాల వాళ్లూ నివసించే అమెరికాలో అత్యధిక మంది మాట్లాడే భాషల్లో తెలుగు ఒకటిగా మారింది. అమెరికాలో పాపులర్ లాంగ్వేజెస్‌లో పదకొండో స్థానంలో తెలుగు ఉంది. మొత్తం అమెరికాలో 350 భాషల్ని గుర్తించారు. అమెరికాకు తెలుగు ప్రజల వలస ఎక్కువగా ఉంటోంది. యూఎస్ సెన్సెస్ బ్యూరో డాటా ప్రకారం ప్రస్తుతం అమెరికాలో 12 లక్షల 30 వేల మంది తెలుగు మాట్లాడే ప్రజలు ఉన్నారు. నిజానికి వీరి సంఖ్య ఏడేళ్ల క్రితం అంటే 2016లో కేవలం 3.2 లక్షలు మాత్రమే. ఏడేళ్లలో ఈ సంఖ్య పన్నెండు లక్షలు దాటిపోయింది. తెలుగు ప్రజలు అత్యధికంగా కాలిఫోర్నియాలో ఉంటున్నారు. ఆ రాష్ట్రంలో రెండు లక్షల మంది తెలుగు మాట్లాడే ప్రజలుంటారు.తర్వాత టెక్సాస్ లో లక్షన్నర మంది, న్యూజెర్సీలో లక్షా పదివేల మంది , ఇలినాయస్ లో 83 వేలు, వర్జీనియాలో 78 వేలు, జార్జియాలో 52 వేల మంది ఉంటున్నారు. ప్రతి ఏడాది పెద్ద ఎత్తున తెలుగు రాష్ట్రాల నుంచి చదువుల కోసం అమెరికా వెళ్తున్నారు. వచ్చిన వారిలో 75 శాతం మంది అక్కడే సెటిల్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. డాలస్ నగరంలో ఎక్కడ చూసినా ఇండియన్స్ ముఖ్యంగా తెలుగువాళ్లే కనిపిస్తారు. అక్కడ ఉంటే సొంత రాష్ట్రంలోనే ఉన్నట్లుగా ఉంటుందని ఎక్కువ మంది అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటారు. భారత్ నుంచి వస్తున్న విద్యార్థుల్లో అత్యధిక మంది తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఉంటున్నారు. అమెరికాలో తెలుగు సినిమాలకు మార్కెట్ అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పుడు ఓ మంచి సినిమా యాభై కోట్ల వసూలు చేస్తోంది అంటే అక్కడ తెలుగు ప్రజలు ఎంత ఎక్కువగా పాతుకుపోయారో అర్థమవుతుంది. చదువుకునేందుకు వచ్చే వారు... తమ కంపెనీల తరఫున ప్రాజెక్టుల కోసం వచ్చే వారు.. మళ్లీ తిరిగి ఇండియాకు వెళ్లాలనుకోవడం లేదు. అక్కడే స్థిరపడిపోతున్నారు. పెద్ద ఎత్తున ఆస్తులు ఉన్న వారు కూడా.. అమెరికాలో సెటిల్ అవ్వాలని అనుకుంటున్నారు. అందుకే తిరిగి వచ్చేందుకు ఆసక్తి చూపించడం లేదు. అయితే ఇటీవలి కాలంలో.. అక్కడ స్థిరపడిన వారు కొంత మంది .. తిరిగి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారని రిపోర్టులు చెబుతున్నాయి. అయితే వీరి సంఖ్య చాలా స్వల్పం.

## ఉధృతికి కొట్టుకుపోయిన పశువులు

**ఆసిఫాబాద్, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వరద ఉధృతికి పశువులు కొట్టుకుపోయాయి. కాగజ్ నగర్ మండలం అందవెల్లి సమీపంలోని పెద్దవాగుకు శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వరద ప్రవాహం భారీగా పెరిగింది. ఎగువన కురిసిన భారీ వర్షానికి వరద ఉధృతి పెరగ్గా.. పశువులు కొట్టుకుపోయాయి. వాగును దాటే క్రమంలో దాదాపు 50 పశువులు ప్రవాహానికి వాగులో కొట్టుకుపోతూ కనిపించాయి. అయితే, దీన్ని చూసిన పశువులు కాపరి కేకలు వేస్తూ సాయం కోసం అర్థించాడు. అదృష్టవశాత్తు బ్రిడ్జి పిల్లర్ల వద్ద పశువులు ప్రవాహ ఉధృతిని తట్టుకుని ఈదుకుంటూ సురక్షితంగా ఒడ్డుకు చేరాయి. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ తతంగాన్ని స్థానికులు వీడియో తీయడంతో నెట్టింట వైరల్‌గా మారాయి.మరోవైపు, ఇదే ఆసిఫాబాద్ జిల్లా వరద ప్రవాహంలో చేపల కోసం జనం ఎగబడ్డారు. వాంకిడి మండలం నవేదరి గ్రామ చెరువులో భారీ వర్షానికి వరద ఉధృతి పెరిగింది. ఈ క్రమంలో ప్రవాహంలో చేపలు కొట్టుకుపోతుండగా గ్రామస్థులు అక్కడకి చేరుకుని వలలు, వస్త్రాలతో చేపలు పట్టేందుకు ఎగబడ్డారు. పెద్ద పెద్ద చేపలు చిక్కడంతో హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణలో బ్లాక్ బుక్ సంచలనం

**కరీంనగర్, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి బ్లాక్ బుక్ హెచ్చరిక హాట్‌టాపిక్‌గా మారింది. అధికార కాంగ్రెస్ నేతల అవినీతికి వంతపాడుతున్న అధికారులు, అక్రమాలకు పాల్పడుతున్న అధికార పార్టీ నేతలు రాష్ట్రంలో మళ్లీ బ్లాక్ డేస్ తెస్తున్నారని.. అలాంటి వారిపై చర్యలకు బ్లాక్ బుక్ రాస్తానని ప్రకటించారు కౌశిక్‌రెడ్డి. రామగుండం ఎన్టీపీసీ బూడిద తరలింపులో అక్రమాలపై మంత్రి పొన్నం 100కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపిస్తూ కొద్ది రోజుల క్రితం తీవ్ర ఆరోపణలు చేశారు కౌశిక్‌రెడ్డి.ఈ క్రమంలో పొన్నం తప్పు చేయలేదంటే వెంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ చేశారు. ఈ క్రమంలోనే తాను బ్లాక్ బుక్ రాస్తున్నానని %ొ%. అందులో తొలి పేరు మంత్రి పొన్నందేనంటూ బుక్‌లో రాసి మీడియాకు ప్రదర్శించారు కూడా%ొ% అయితే ఇంతకీ ఈ బ్లాక్ బుక్ రాయాలనే ఆలోచన కౌశిక్‌రెడ్డి సొంతంగా తీసుకున్నదా? పార్టీ సూచనలు, ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? అన్నది మాత్రం స్పష్టం కాలేదు. తాను రాసే బ్లాక్ బుక్‌లో పేర్లు ఉన్నవారిపై బీఆర్ఎస్ అధికారంలో రాగానే చర్యలు ఉంటాయని కౌశిక్‌రెడ్డి చెప్పడం%ొ% ఇటు బీఆర్ఎస్‌లోనూ.. అటు కాంగ్రెస్‌లోనూ చర్చనీయాంశంగా మారింది. అసలు ఏ అధికారంతో పార్టీ తరఫున కౌశిక్‌రెడ్డి ప్రకటన చేస్తారంటూ గులాబీ పార్టీ నేతలే గొణుక్కుంటున్నారు.ఏపీలో టీడీపీ యువనేత లోకేశ్ రెడ్‌బుక్ నుంచి స్ఫూర్తి పొంది%ొ% కౌశిక్‌రెడ్డి అలాంటి ప్రకటన చేశారా? అంటూ కొందరు ఆరా తీస్తున్నారు. లోకేశ్ అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు కుమారుడిగా, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో పార్టీలో నిర్ణయం తీసుకుని రెడ్‌బుక్ రాశారని%ొ%. కౌశిక్‌రెడ్డికి పార్టీలో ఏం అధికారం ఉందని వారు ప్రశ్నిస్తున్నారు. నిన్న గాక మొన్న పార్టీలో చేరి%ొ% ఈటల రాజేందర్ పుణ్యమా అని ఎమ్మెల్సీ అయిపోయారని%ొ% కాలం కలిసివచ్చి ఎమ్మెల్యే అయినంత మాత్రాన తనదే పార్టీ అన్నట్లు బ్లాక్ బుక్ రాయడమేంటని ప్రశ్నిస్తున్నారు మరికొందరు నేతలు.కేటీఆర్ లేదా కేసీఆర్ లు ఏమైనా కౌశిక్‌కు ప్రత్యేక అధికారాలిచ్చారా? అంటూ కొంతమంది బీఆర్ఎస్ నేతలే ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై అణచివేతతోపాటు తమ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించడానికి లోకేశ్ రెడ్‌బుక్ రాస్తున్నట్లు చెప్పారు. తన యువగళం పాదయాత్రలో కార్యకర్తల వేదనను చూసి ఆ నిర్ణయం తీసుకున్నారు. కానీ, తెలంగాణలో కౌశిక్‌రెడ్డి సొంత వ్యవహారంలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదారు నెలలకే బ్లాక్‌బుక్ అంటూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం సరికాదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.బూడిద తరలింపులో జిల్లా మంత్రితో వచ్చిన గొడవను%ొ% పార్టీకి ఆపాదిస్తూ బ్లాక్ బుక్ రాయడానికి కౌశిక్ ఎవరనే చర్చ మొదలైంది. మరోవైపు కౌశిక్ రెడ్డి చేసిన ప్రకటనకు మద్దతుగా ఆ పార్టీలో ఏ నేత మాట్లాడటం లేదు. దీంతో కౌశిక్‌రెడ్డి బ్లాక్ బుక్ వ్యవహారంతో పార్టీకి ఎటువంటి సంబంధం లేదనే వాదన వినిపిస్తోంది. బీఆర్ఎస్ ముఖ్యనేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతోపాటు మాజీ మంత్రులు సైతం%ొ%. కౌశిక్‌రెడ్డి, మంత్రి పొన్నం మధ్య వివాదాన్ని ఓ జిల్లా ఇష్యూగానే పరిగణిస్తున్నట్లు చెబుతున్నారు. అలాంటప్పుడు కౌశిక్‌రెడ్డి బ్లాక్‌బుక్‌కు ఏ మాత్రం సీరియస్‌నెస్ ఉండదనే అభిప్రాయమే వ్యక్తమవుతోంది. ఇలాంటి రాతలు, ప్రకటన వల్ల పార్టీ ఇమేజ్ మరింత డామేజ్ అయ్యే అవకాశం కూడా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి.లోకేశ్‌తో తనను తాను పోల్చుకోవడం కౌశిక్‌రెడ్డికి అడ్వాంటేజ్ ఏమో గాని%ొ% బ్లాక్‌బుక్ వంటి ప్రకటనతో సీరియస్ అంశాన్ని నీరుగార్చే అవకాశం ఉంటుందని కొందరు బీఆర్ఎస్ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి కౌశిక్‌రెడ్డి బ్లాక్‌బుక్ నిర్ణయం ఆవేశంగా తీసుకున్నదా? లేక పార్టీ పెద్దలతో నిర్ణయించిన తర్వాతే అలాంటి ప్రకటన చేయాల్సి వచ్చిందా? అన్నది తేలాల్సి వుంది. పార్టీ పరంగా విధాన నిర్ణయాలు తీసుకున్నప్పుడు అగ్ర నేతలో%ొ% పార్టీలో పెద్ద పదవుల్లో ఉన్న నేతలో ఇలాంటి ప్రకటన చేస్తే బాగుండేదని బీఆర్ఎస్ వర్గాల అభిప్రాయం.

## కాంగ్రెస్ ఖాతాలోకి నల్గొండ డీసీసీబీ

**నల్గొండ, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**



ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. డీసీసీబీ ఛైర్మన్ గొంగడి మహేందరెడ్డిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో ఆయన పదవి కోల్పోవడంతోపాటు డీసీసీబీ ఛైర్మన్ వ్యవహారంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తమ పార్టీకి చెందిన వారికి ముఖ్య పదవులను కట్టేబట్టే ఆలోచనల్లో ఆ పార్టీ నేతలు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 మంది ఎమ్మెల్యేలు గెలుచుకున్న కాంగ్రెస్.. డీసీసీబీ పీఠంపై కన్నేసింది. 2021 ఫిబ్రవరిలో జరిగిన నసహకార సంఘాల ఎన్నికల్లో గెలిచి ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు (డిసిసిబి) ఛైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్?గా గొంగిడి మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు.డీసీసీబీలో మొత్తం 21 మంది డైరెక్టర్లు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 19 మందే ఉన్నారు. రిజర్వేషన్ల సభ్యులు లేకపోవడంతో మరో ఇద్దరిని నామినేట్ చేయలేదు. 19 మంది డైరెక్టర్లలో 18 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే. మునుగోడు పీఏసీఎస్ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్. ఈ పదవిని తన అనుచరుడికి కట్టబెట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భావించారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 9 మంది డిసిసిబి డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీబీని తన ఖాతాలో వేసుకునేందుకు కాంగ్రెస్ పావులు కదిపింది. దీంతో ఈనెల 10వ తేదీన ఛైర్మన్ మహేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానానికి 14 మంది డైరెక్టర్లు నోటీసులు ఇచ్చారు.డీసీసీబీ ఛైర్మన్ పదవిని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆశిస్తున్నారు. 19 మందిలో 15 మంది డైరెక్టర్ల మద్దతు కూడగట్టిన శ్రీనివాస్ రెడ్డి క్యాంపుకు తీసుకెళ్లారు. డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్ అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించారు. 14 మంది డైరెక్టర్లు క్యాంపు నుంచి నేరుగా కార్యాలయానికి వచ్చారు. అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్?కు ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డితో పాటు మరో ముగ్గురు బిఆర్ఎస్ డైరెక్టర్లు సమావేశానికి హాజరు కాలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా పదిమంది కాంగ్రెస్ డైరెక్టర్లతో పాటు బీఆర్ఎస్?కు చెందిన ఐదుగురు డైరెక్టర్లు కూడా మద్దతు ఇచ్చారు. దీంతో ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై కాంగ్రెస్ పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆయన డీసీసీబీ ఛైర్మన్ పదవిని కోల్పోయారు. ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో తాత్కాలిక ఛైర్మన్?గా బాధ్యతలను వైస్ ఛైర్మన్ ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి చేపట్టారు.డీసీసీబీ నూతన ఛైర్మన్ ఎన్నికను జూన్ 1న నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున ఛైర్మన్ రేసులో ఉన్నారు. కుంభం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో 15 మంది డైరెక్టర్లను 17 రోజులుగా క్యాంపు నిర్వహించి నేరుగా ఓటింగ్ పిలుచుకుని వచ్చారు. జూలై 1న జరిగే ఎన్నికలో కుంభం శ్రీనివాస్ రెడ్డి ఛైర్మన్?గా ఎన్నిక లాంచనం కానున్నట్లు తెలుస్తోంది. దీంతో నల్లగొండ డీసీసీబీ కాంగ్రెస్ ఖాతాలో వేసుకోనుంది.

## అప్పులా...ఆగండి... ఆగండి...

**హైదరాబాద్, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

పాలన గాడిలో పెట్టే పనిలో రేవంత్ సర్కార్ ఉంది. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉన్న అతి పెద్ద సమస్య రుణ మాఫీ. ఆ తర్వాత ఆరు హామీలు నెరవేర్చేందుకు సమకూరవలసిన డబ్బు. ఇవన్నీ పక్కనపెడితే గత పదేళ్లుగా బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కు తిప్పలుగా తయారవుతున్నాయి. రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో ఎక్కువ శాతం అప్పులు, జీతాల చెల్లింపులకే పోతోంది. కేసీఆర్ సర్కార్ చేసిన అప్పులకు నెల నెలా వడ్డీలు కట్టవలసిన దుస్థితి ఏర్పడింది. యావరేజ్ న చూస్తే రోజుకు రూ.207 కోట్లు కేవలం వడ్డీల రూపంలో చెల్లించాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితిలో సంక్షే పథకాలను అమలు చేసేదెలా? అన్నదే రేవంత్ సర్కార్ ను వేధిస్తున్న సమస్య, రేవంత్ సర్కార్ కేలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్తగా అప్పులు ఇష్టారీతిన చేయొద్దనే నిర్ణయం తీసుకుంది. నెలకు కేవలం తెచ్చిన అప్పులకు కట్టే వడ్డీ రూ.6 వేల కోట్లకు పైగానే అని స్టేట్ ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అధికారులు చెబుతున్నారు. ఒక పక్క బీఆర్ఎస్ చేసిన అప్పులు ఎలాగోలా తిప్పలు పడి కడుతుంటే పదే పదే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ సర్కార్ ను రెచ్చగొట్టి ఇరుకున పెడుతున్నారు. రుణమాఫీ డెడ్ లైన్ అందులో భాగమే. ఇలాంటి డెడ్ లైన్స్ రెచ్చగొట్టి పెట్టించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఊపిరి సలపకుండా చేయడమే అని రాజకీయ విమర్శకులు సైతం బీఆర్ఎస్ ఎత్తుగడలను ఎండగడుతున్నారు. ఇప్పటి దాకా రేవంత్ సర్కార్ ప్రయోపయోగ నిర్మాణాలు, పథకాలు తదితర పనులకు గాను దాదాపు రూ.7 వేల కోట్ల మూలధన వ్యయంగా ఖర్చు చేసింది.గత సర్కార్ ఇష్టారీతిన చేసినట్లుగా గాక ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని రేవంత్ సర్కార్ రాష్ట్ర ఆర్థిక శాఖకు సూచనలు ఇచ్చారని తెలుస్తోంది. బడ్జెట్ లిమిట్స్ కు లోబడి మార్కెట్ రుణాలు తీసుకుని బడ్జెట్, ప్రణాళికేతర ఖర్చులకు సరిపడేలా సర్దుబాటు విధానాన్ని రేవంత్ సర్కార్ పాటిస్తోంది. పైగా గతంతో పోలిస్తే ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం ఆరంభంలోనే అప్పులు తగ్గుముఖం పట్టేలా చేశారు రేవంత్ . గతంతో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగినందున రుణాలు తీసుకునే పరిధి పెరిగింది. జీఎస్డీపీ ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వం తక్కువ అప్పులు చేయటం కొత్త మార్పునకు సంకేతం. సాధారణంగా ప్రభుత్వాలు తాము చేసే రీపేమెంట్ల కంటే ఎక్కువ రుణాలు తీసుకుంటాయి. కానీ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణం కంటే ఎక్కువ వడ్డీలు చెల్లించింది. తెచ్చిన అప్పుల కంటే తిరిగి చెల్లింపులు చేసింది ఎక్కువగా ఉండటం రేవంత్ సర్కారు ఆర్థిక క్రమశిక్షణకు అద్దం పడుతోంది.గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో రూ.31 వేల కోట్ల రైతు రుణాల మాఫీకి ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర నిర్ణయం తీసుకుంది. మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. భారీ నిధులతో కూడుకున్న పనులే. వీటన్నింటికీ మించి ప్రతి నెలా మొదటి అయిదు రోజుల్లోనే ఉద్యోగులకు జీతాలను పంపిణీ చేసే ప్రక్రియను పునరుద్ధరించిన తీరు రేవంత్ సర్కారు ఆర్థిక క్రమశిక్షణకు సాక్ష్యం.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । జూన్ । 30 । 2024
జనరల్ న్యూస్ 07

# కనిపించని సజ్జల



**గుంటూరు, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

సజ్జల రామకృష్ణారెడ్డి ఏమయ్యారు? ఎక్కడున్నారు? గతంలో వైసీపీ పాలసీలపై పరిగెత్తి మరీ ప్రెస్‌మీట్లు పెట్టిన సజ్జల ఎందుకు కనిపించడం లేదు? ఏపీ రాజకీయాల్లో ఇవే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కొడాలి నాని, పేర్నినాని, రోజా, అమర్నాథ్, అంబటి రాంబాబు లాంటివారు గతంలో వైసీపీ తరుపున ప్రెస్‌మీట్లు పెట్టేవారు. అయితే, వీరంతా కేవలం పవన్, చంద్రబాబు, లోకేష్ ను తిట్టడానికే పరిమితం అయ్యేవారు. పాలసీలపై మాట్లాడటానికి మాత్రం వీళ్లు దూరంగా ఉండేవారు. వీరంతా జగన్ కేబినెట్‌లో మంత్రులుగా చేసినప్పటికీ.. వారి శాఖలకు సంబంధించిన పాలసీ వ్యవహారాలపై మాత్రం సజ్జల రామకృష్ణరెడ్డి మాత్రమే మాట్లాడేవారు. పార్టీ, ప్రభుత్వ విధివిధానాలు ఆయనే చెప్పేవారు.కానీ.. అధికారం చేతులు మారిన తర్వాత సజ్జల కనిపించడం లేదు. పార్టీకి సంబంధించిన అంశాలు కూడా మాట్లాడం లేదు. జగన్‌కు ప్రతిపక్ష హోదా, కాంగ్రెస్‌లో వైసీపీ విలీనం లాంటి వార్తలపై కూడా ఆయన స్పందించడం లేదు. ఇలాంటి కీలకమైన అంశాలపై పేర్ని నాని మొన్న ప్రెస్‌మీట్ పెట్టారు. దీంతో.. జగన్ ప్రియారిటీలను మార్చుకున్నారా? సజ్జలను దూరం పెట్టారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సజ్జల వలనే ఓడిపోయామనే ప్రచారాన్ని జగన్ కూడా నమ్మారా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.వైసీపీ ఓటమికి కారణమేంటని ప్రశ్నిస్తే సొంత పార్టీ వాళ్లు కూడా చెప్పే మొదటి పేరు సజ్జల రామకృష్ణారెడ్డి. గ్రౌండ్ లెవెల్ వాస్తవాలను జగన్‌కు తెలియకుండా సజ్జల ఓ సైంధవుడిలా వ్యవహించారని ఇంటా బయటా వినిపస్తున్న మాట. ఎన్నికలకు ముందే ఈ విషయం చాలా మంది వైసీపీ నాయకులు చెప్పినా.. జగన్ వినలేదు. సజ్జలపై తీవ్రమైన ఆరోపణలు చేసి కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రాంనారాయణ రెడ్డి లాంటి వారు బయటకు వచ్చారు. అప్పుడు జగన్ తన మంత్రులు, ఎమ్మెల్యేలతో శ్రీధర్ రెడ్డి, ఆనం రాంనారాయణ రెడ్డి లాంటివారిపై మాటల దాడి చేయించారు.అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా చాలా మంది వైసీపీ నేతలు సజ్జలవైపే చూపిస్తున్నారు. మొన్నటికి మొన్న గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కూడా సజ్జలపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. గ్రౌండ్ విషయాలు తమ అధినేతకు తెలయకుండా సజ్జల చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు, మంత్రులు జగన్ కు కలిసేందుకు కూడా అవకాశం లేకుండా ఓ గోడలా సజ్జల అడ్డంగా ఉన్నారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మంత్రులు మితిమీరి మాట్లాడినా.. అడ్డుకోవాల్సిన సజ్జల వారిని ప్రోత్సహించారని అన్నారు. అందుకే వైసీపీ ఇంత ఘోరంగా ఓడిపోయిందని చెప్పారు. అయితే.. ఇది ఒక్క కాసు మహేష్ రెడ్డికే పరిమితం కాలేదు.పార్టీలో నేతలంగా పరోక్షంగానో.. ప్రత్యక్షంగానో ఓటమికి ప్రధాన కారణం సజ్జల అని అంటున్నారు. అయితే కొంతమంది ధైర్యంగా వ్యక్తం చేస్తున్నారు. మరికొంత మంది లోలోపల గుసగుసలాడుతున్నారు. పార్టీలోనే కాకుండా ప్రత్యర్థులు కూడా సజ్జల తీరుపై చాలా ఏళ్లుగా విమర్శలు చేస్తూనే వస్తున్నారు. పేరుకే జగన్ కేబినెట్‌లో మంత్రులున్నారే కానీ.. వారి వ్యవహారాలన్నీ సజ్జలే చూస్తున్నారని ప్రత్యర్థులు విమర్శలు చేస్తూ వచ్చేవారు. కానీ, జగన్ మాత్రం ఇవన్నీ రాజకీయ విమర్శలకుగానే చూశారు తప్పా.. అందులో నిజమెంత ఉందో తెలుసుకోలేకపోయారు. చివరికి ఓటమి తర్వాత ఆయనకు తత్వం బోధపడిందని అంటున్నారు. అందుకే సజ్జలను పక్కన పెట్టారని చెబుతున్నారు.అయితే.. మరో వర్షన్ కూడా వినిపిస్తోంది. ఎవరో ఏదో చెబితే వినే తత్వం జగన్ ది కాదని అంటున్నారు. నిజంగానే ప్రత్యర్థులో, పార్టీ నేతలో చెప్తే వినే పరిస్థితుల్లో జగన్ ఉంటే ఈ స్థాయి ఓటమిని మూటకట్టుకునే వారు కాదనే వాదనలు కూడా ఉన్నాయి. కానీ, సజ్జలను జగన్ పక్కన పెట్టడం కాదని.. జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత సైలెంట్‌గా సజ్జలే సైడ్ అయ్యారని వైసీపీ నేతల్లో ఓ వర్గం చెబుతోంది. అందులో భాగంగానే తన కొడుకు సజ్జల భార్గవ్ రెడ్డిని కూడా సోషల్ మీడియా బాధ్యతలను నుంచి తప్పించారనే ప్రచారం జరుగుతోంది. ఈ వాదనల్లో నిజం ఏదైనా.. సజ్జల, జగన్ మధ్య కాస్త గ్యాప్ పెరిగిందన్నది వాస్తవంగా తెలుస్తోంది.

## జగన్ కేరాఫ్ బెంగళూరు ప్యాలెస్



**అనంతపురం, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. ఏపీ మాజీ సీఎం. మొన్నటి వరకు తాడేపల్లిలో ఉండేది ఆయన నివాసం. ప్రస్తుతం ఆయన కేరాఫ్ అడ్రస్ మాత్రం బెంగళూరులోని యలహంక ప్యాలెస్. అవును.. ఆయన ఆ ప్యాలెస్ దాటి రావడం లేదు.. ఎవ్వరిని కలవడం లేదు. ఏపీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు జగన్ చెప్పిన మాటలు ఇవి. 2019 ఎన్నికల్లో గెలిచినట్టు 151 సీట్లతో మనం సర్దుకుపోవద్దు. ఈసారి.. అంటే మొన్న జరిగిన ఎన్నికల్లో 175 సీట్లు సాధించాల్సిందే. దీని కోసం ఆయన అనేక మార్పులు చేర్పులు చేశారు. ఎమ్మెల్యేల నియోజకవర్గాలను మార్చేశారు. కొత్త వారిని చేర్చారు. పాతవారిని మార్చేశారు. మరి ఇంతా చేస్తే ఏం జరిగింది. ప్రజలు జగన్‌నే మార్చేశారు. 175 దేవుడెరుగు.. ఏకంగా 11కు పడిపోయింది సీట్ల సంఖ్య. జగన్ ఏం మాట్లాడారో ప్రజలు మర్చిపోయినా.. ఆయనకైతే గుర్తుండి ఉండే ఉంటుంది కదా. నేను ఊహించింది ఏంటి? జరిగింది ఏంటి? అనే డైలమాలో ఉండిపోయారు జగన్. తాడేపల్లి నుంచి మకాం ఫస్ట్ పులివెందులకు షిఫ్ట్ అయ్యింది. ఆ తర్వాత అటు నుంచి అటే బెంగళూరుకు వెళ్లిపోయారు. నిజానికి మొదట అందరూ అనుకున్నది ఏంటంటే.. జగన్‌పై ఇక్కడైతే నిఘా ఉంటుంది. అదే బెంగళూరులో అయితే అలాంటి ఇబ్బందులు ఉండవు. అక్కడే జగన్ కీలక నేతలతో కలిసి వ్యూహాలు రచిస్తారని అంతా ఊహించారు. కానీ.. అక్కడ ఇది కూడా జరగడం లేదు. జగన్‌తో నేతలు కూడా భేటీ అవ్వడం లేదు. కాబట్టి వ్యూహా రచన ఏం జరగడం లేదు. మరి బెంగళూరులోని యలహంక ప్యాలెస్‌లో జగన్ ఏం చేస్తున్నారు?జగన్ బెంగళూరుకు వెళ్లడానికి రెండు కారణాలు ఉండి ఉండాలి. ఒకటి.. ఓటమి తర్వాత ఎవ్వరికి ముఖం చూపించుకునే పరిస్థితి లేకపోవడం. రెండవది.. ఐదేళ్ల పాటు సీఎంగా తెగ కష్టపడ్డాను కాబట్టి.. మనసుకు, శరీరానికి కాస్త రెస్ట్ కావాలని కోరుకోవడం. ఈ రెండు కారణాలలో ఏదో ఒక కారణంతోనే ఆయన బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి ఉండాలి. కానీ రెస్ట్ కోసమే ఆయన బెంగళూరుకు వెళ్లే చాన్స్ అయితే లేదు. ఎందుకంటే ఎన్నికలు ముగియనగానే ఆయన లండన్ వెళ్లారు. కుటుంబంతో సహా కొన్ని రోజుల పాటు ఆయన వివిధ దేశాలను చుట్టి వచ్చారు. చాలా రిలాక్సేషన్ తర్వాతే ఆయన తిరిగి ఇండియాకు వచ్చారు. ఆయన మళ్లీ రెస్ట్ కోసమే బెంగళూరుకు వెళ్లే పరిస్థితి అయితే లేదు. అయితే జగన్ ఓటమిని తట్టుకోలేకే బెంగళూరుకు తన కేరాఫ్ అడ్రస్‌ను మార్చేశారని తెలుస్తుంది.

జగన్‌కు తాడేపల్లిలో ఓ ఇల్లు ఉంది. ఆ తర్వాత సొంత గడ్డ పులివెందులలో మరో ఇల్లు ఉంది. కానీ ఈ రెండింటిలో దేనిని చూస్ చేసుకోలేకపోయారు. తాడేపల్లి అనేది అమరావతిలో ఉన్న ప్రాంతం. అక్కడ జగన్ అంటే నచ్చేవారు, మెచ్చేవారు ఎవరూ లేరు. అధికారంలో ఉన్నప్పుడు తన ఇంటి పరిసరాలవైపు ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. అక్కడికి ఎవ్వరూ వచ్చినా.. ఏ నేతతో మాట్లాడినా.. వారి మొఖాల్లో 11 నెంబర్ కనిపిస్తుంది.అంతేకాదు.. ఎప్పుడు ఏ వైపు నుంచి నిరసన వ్యక్తమవుతుందో తెలియని పరిస్థితి. అందుకే పులివెందులలో పర్యటన పెట్టుకున్నారు. అక్కడ కూడా అదే పరిస్థితి.వైసీపీకి మంచి పట్టున్న ప్రాంతం రాయలసీమ అనే ముద్ర ఉండేది. ఈ ఎన్నికల దెబ్బకు ఆ ముద్ర కూడా చెరిగిపోయింది. పులివెందులలో తనను కలిసే నేతలు, అనుచరులను చూస్తుంటే ఆయనకు ఓటమి బాధ మరింత ఎక్కువవుతున్నట్టు తెలుస్తుంది. అందుకే ఒంటరిగా ఉండేందుకే ఆయన యలహంక ప్యాలెస్‌కు వెళ్లారని తెలుస్తుంది. అక్కడైతేనే తన మనసుకు కాస్త ప్రశాంతత దొరుకుతుంది. అక్కడైతేనే ఎవ్వరూ రారు.. ప్రభుత్వ నిఘా ఉండదు. నిరసనల బాధ లేదు.. పరామర్శల గోల లేదు. మొత్తానికి తన దారుణ ఓటమిని మర్చిపోయేందుకు టైమ్ దొరుకుతుంది. అసలు ఈ ఎన్నికలే జరగలేదు.. ఆ ఎన్నికల్లో నేను పోటీ చేయలేదు. 11 సీట్లు రాలేదు.. అనే ఫీలింగ్ కోసమే జగన్ యలహంక ప్యాలెస్‌కు చేరినట్టు అర్థమవుతుంది.

## రివేంజ్ రాజకీయాలేనా....

**విశాఖపట్టణం, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీలో రివేంజ్ రాజకీయాలు ఉండవని చంద్రబాబు ప్రకటించారు. కానీ వస్తూ వస్తూ మంగళగిరిలోని వైసీపీ కేంద్ర కార్యాలయం కూల్చివేతతో పాలన ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైసీపీ కార్యాలయాలకు నోటీసులు ఇచ్చారు. ఎందుకు కూల్చకూడదో సమాధానం ఇవ్వాలని వాటిలో పొందుపరిచారు. ఏపీలో ప్రతీకార రాజకీయాలు ఉండవని ఒకవైపు ప్రకటిస్తూనే.. తెర వెనుక సామ, దాన దండోపాయాలను ప్రయోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గత ఐదు సంవత్సరాలుగా విధ్వంసకర పాలన అంటూ ప్రజల్లోకి వెళ్లిన వారే.. అధికారంలోకి వచ్చాక అదే తరహా పాలన ప్రారంభించడంపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఆదర్శం మాటల వరకే పరిమితం అయిందని.. చేతలు చెయ్యి దాటి పోతున్నాయని కామెంట్స్ వినిపిస్తున్నాయి. కొద్ది రోజులపాటు పాలనపై దృష్టి సారిస్తే గత ప్రభుత్వ వైఫల్యాలు వాటంతట అవే బయటపడతాయని.. కానీ టిడిపి కూటమి దూకుడు మున్ముందు ఇబ్బందికర పరిస్థితులు తెచ్చిపెడతాయని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలపై కేసులు, చార్జ్ షీట్లు ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వంలో నిర్ణయాలపై క్యాబినెట్ సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి లోటుపాట్లు బయటకు తీయాలని నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు వైసీపీలో కీలక నేతలుగా ఉన్న వారిపై రాజకీయంగా టార్గెట్ చేసుకున్నారు. మద్యం, ఇసుక కుంభకోణాలు అంటూ దర్యాప్తులు ప్రారంభించారు. ఏపీ బేవరేజెస్ చైర్మన్ వాసుదేవరెడ్డి ఇంట్లో కీలక తనిఖీలు చేశారు.మరోవైపు అధికారులను పెద్ద ఎత్తున బదిలీ చేశారు. 19 మంది ఐఏఎస్ అధికారులపై ఒకేసారి బదిలీ వేటు వేశారు. నలుగురు కీలక అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా మొండి చేయి చూపారు. మాజీ సీఎం జగన్ తో పాటు ఆయనకు అత్యంత సన్నిహితులైన సజ్జల రామకృష్ణారెడ్డి, వై వి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి.. ఇలా మొత్తం జగన్ అస్మదీయుల చుట్టూ ఉచ్చు బిగిస్తున్నారు. ఏ చిన్న అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు.గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, కొన్ని కీలక ప్రాజెక్టులలో వీరి పాత్ర ఏంటి అన్నది పూర్తి ఆరా తీస్తున్నారు.ప్రధానంగా గత ఐదేళ్లుగాప్రభుత్వం మద్యం విధానంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు.ప్రభుత్వంలో ఆ నలుగురు పెద్దల పాత్ర ఇందులో ఉందని అనుమానిస్తున్నారు. పక్కా ఆధారాలను సేకరిస్తున్నారు.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాజకీయంగా దెబ్బతీయాలని.. ఆ కుటుంబాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలని గట్టి వ్యూహం పన్నుతున్నారు. అసలు పుంగనూరులో పెద్దిరెడ్డి అడుగుపెట్టకుండా చేయాలని భావిస్తున్నారు. పుంగనూరు మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లను టిడిపి వైపు వచ్చేలా అన్ని రకాల ఒత్తిడిలు చేశారు. ఒత్తిళ్లకు తలొగ్గి వారు టిడిపి వైపు వచ్చేందుకు కూడా సిద్ధపడ్డారు. వైసీపీ నేతలు నోరు తెరవకుండా కేసుల పేరుతో వారిని భయపెడుతున్నారు. బహిరంగంగా మాట్లాడేందుకు కూడా వారు భయపడుతున్నారు.వైసీపీలో ఫైర్ బ్రాండ్లు గా ఉన్నవారు సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయేలా హెచ్చరికలు జారీ చేస్తున్నారు.గత ఐదు సంవత్సరాల విధ్వంసకర పాలన అంటూ విపక్షాలు చేసిన ఆరోపణలను ప్రజలు నమ్మారు. వైసీపీని అధికారానికి దూరం చేశారు. అధికార పీఠంపై కూటమిని నిలబెట్టారు. కానీ అదే పందాను కూటమి ప్రభుత్వం సైతం అనుసరిస్తుండడాన్ని మాత్రం ప్రజలు గమనిస్తున్నారు. మున్ముందు ఇదే దూకుడుతో ముందుకు సాగితే.. కూటమి ప్రభుత్వం సైతం ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకోవడం ఖాయం. అది ఎంతో దూరంలో లేదు. ఆలోచించుకోవాల్సింది చంద్రబాబుతో పాటు పవనే. పగ ప్రతీకార రాజకీయాలకు దూరంగా ఉండి సజావుగా పాలన సాగిస్తే ప్రజల మన్ననలు అందుకుంటారు. లేకుంటే మూల్యం తప్పదని విశ్లేషకులు సైతం హెచ్చరిస్తున్నారు.

## ఏడాది ముందే... రెడ్ సిగ్నల్

### లైట్ తీసుకున్న జగన్

**తిరుపతి, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

2024 శాసనసభ ఎన్నికల్లో తాము ఎలా తీర్పు చెప్పబోతున్నామో జనం ఒక ఏడాది ముందే చెప్పారు. కానీ వైసీపీ అధినేత జగన్ కు మాత్రం అర్థం కాలేదు. అర్థం అయినా పట్టించుకోలేదనుకోవాలి. జనం స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. మేం ఇచ్చే తీర్పు ఇదే అని కుండబద్దలు కొట్టారు. అయినా అలివిమాలిన మొండితనం అహం దానిని జీర్ణం చేసుకోవడానికి జగన్ కు అడ్డం వచ్చినట్లుంది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటున్నట్లు తీరా శాసనసభ ఎన్నికలు అయిపోయిన తర్వాత బాధపడి ఏం లాభం? మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు వచ్చినప్పుడే జగన్ మేలుకుని ఉంటే ఇంత దారుణమైన ఓటమిని మాత్రం ఖచ్చితంగా జగన్ చవి చూసేవారు కాదు. పట్టభద్రుల ఎన్నికల్లో మూడు చోట్ల ఓటమికి గల కారణాలను లోతుగా పరిశీలించి ఉంటే ఇంతటి పరిస్థితి పార్టికి పట్టేది కాదు. అవును.. ఎవరు మర్చిపోయినా.. జగన్ గుర్తుకు తెచ్చుకోవాలి. శాసనసభ ఎన్నికలకు ఏడాదిన్నర ముందుగానే రాష్ట్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. మూడు ప్రాంతాలు అంటే దాదాపు రాష్ట్రమంతటా ఆ ఎన్నికల ఫలితాలు ప్రజానాడిని ప్రతిబింబిస్తాయి. ఒకరకంగా జగన్ కు ఆ ఎన్నిక మంచి చేయాల్సి ఉంది. ఎందుకంటే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ అధికార వైసీపీ ఓటమి పాలయింది. అప్పటి వరకూ ఓటమి అన్న మాట ఎరుగని జగన్ అండ్ కో దానిని తేలిగ్గా తీసిపారేశారు. పేరుకు పట్టభద్రుల స్థానాలయినప్పటికీ దాదాపు వందకు పైగా శాసనసభ నియోజకవర్గాల్లో ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే ఎన్నికలవి. ఉత్తరాంధ్ర, పశ్చిమ రాయలసీమ, తూర్పు రాయలసీమ ప్రాంతాల్లో ఎన్నికలు జరిగాయి. అప్పుడు జనసేనతో పొత్తు లేదు. బీజేపీతో టీడీపీకి సఖ్యత లేదు. అయినా జనం టీడీపీ అభ్యర్థులకే పట్టం కట్టారు. ఇది బలమైన సంకేతం కాదా? ఇక్కడ ఓటమి ఎందుకొచ్చిందని ఒక్క రోజు దానిపై కేటాయించి పోస్టుమార్టం చేస్తే ఇంతటి దుర్గతి పట్టి ఉండేది కాదు గదా,అప్పటి వరకూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీదే వన్ సైడ్ విక్టరీ. అన్ని కార్పొరేషన్లు కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలో తాడిపత్రి మినహాయించి ఫ్యాన్ పార్టీ అన్నింటినీ తన ఖాతాలో వేసుకుంది. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో ప్రజలు, ప్రభుత్వోద్యోగుల నాడి తెలుస్తుంది. ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందో సానుకూలత ఉందో తెలుసుకునే వీలుంది. పశ్చిమ రాయలసీమ పరిధిలోని కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి టీడీపీ తరుపున భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పోటీ చేసి గెలిచారు. తూర్పు రాయలసీమకు సంబంధించి చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లా అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ విజయం సాధించారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి జరుగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి వేపాడ చిరంజీవిరావు విజయం సాధించారు. అయితే అప్పుడు వైసీపీ నేతలు ఈ ఎన్నికలు తమకు కొత్త అని, ఎలక్షనీరింగ్ ను తమ నేతలు చేయలేకపోయారని కుంటిసాకులు చెప్పి జగన్ ను తప్పుదోవపట్టించారు. అది నమ్మితాడేపల్లిలో కూర్చున్న జగన్ ఆ ఫలితాలను తేలిగ్గా తీసుకున్నారు.ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ఓమిని చూసైనా అక్కడ రాజధాని కంటే జనం మరొకటి ఆలోచిస్తున్నారని భావించి ఉంటే ఇంత భారీ డ్యామేజీ జరిగి ఉండేది కాదు. కానీ ఆ పనిచేయలేదు. రాయలసీమలో పట్టున్న వైసీపీకి చిత్తూరు, నెల్లూరు, కడప, ప్రకాశం జిల్లాల్లో జరిగిన ఎన్నికల్లో ఓటమిని చవిచూసినప్పుడయినా ఎక్కడో తేడా కొడుతుందన్న సందేహం వచ్చి ఉండాలి. కానీ సీమ తనను మోసం చేయదనుకున్నారు. నెల్లూరు, ప్రకాశంలో తనకు తిరుగులేదనుకున్నారు. అతి విశ్వాసంతో ఆ ఓటమిని అస్సలు పట్టించుకోలేదు. ఆ ఓటమిపై కనీసం విశ్లేషణ చేసేంత తీరిక కూడా జగన్ కు లేదు. పోనీ ఏమైనా పర్యటనలతో బిజీగా ఉన్నారా? అంటే అదీ లేదు. మూడు ప్రాంతాల నేతలను పిలిచి ఒక్కసారి మాట్లాడి వారితో గ్రౌండ్ రియాలిటీ తెలుసుకుని ఉంటే నాడే తన పరిస్థితి తనకు తెలిసి వచ్చేది. కానీ జగన్ ను అలాంటి పోస్టుమార్టం చేయకుండా కొందరు కోటరీ నేతలు అడ్డుపడటంతో శాసనసభ ఎన్నికలకు వచ్చే సరికి అసలుకే ఎసరు వచ్చింది. ప్రభుత్వంపై యువతలో వ్యతిరేకత ఎక్కువగా ఉందని నాడే ఆ ఎన్నికల్లో వ్యక్తమయింది. నిరుద్యోగ సమస్య పెరిగి పోవడం, పరిశ్రమలు రాకపోవడం, ఉపాధి అవకాశాలు తగ్గడం వంటి కారణాలతో గ్రాడ్యుయేట్లు తమకు అండగా నిలుస్తారని భావించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసింది. పథకాల ప్రయోజనం పొందుతున్న కుటుంబాలకు చెందిన వారు కూడా పెద్ద సంఖ్యలో ఈ ఓటర్ల జాబితాలో ఉన్నారు ప్రభుత్వ ఉద్యోగులు కూడా అడ్డంతిరిగి వైసీపీకి వ్యతిరేకంగా పనిచేశారు. అప్పుడు ఆఎన్నికలు బ్యాలట్ పేపర్లపైనే జరిగాయి.

## నేతలపై కేసులు తిరగదోడుతున్నారు...

**విజయవాడ, జూన్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

వైసిపి ముఖ్య నేతలపై రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్ చేసిందా? గత ఐదేళ్లలో వైసిపి నేతలపై నమోదైన కేసుల స్టేటస్ రిపోర్టు కోరిందా? ముఖ్య కేసులను రీఓపెన్ చేస్తోందా? అదే జరిగితే వైసిపి ముఖ్య నేతల చుట్టూ ఉచ్చు బిగియనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈ పాత కేసుల్లో సజ్జలతో సహా వైసిపి కీలక నేతలు ఉన్నారు. దీంతో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. జగన్ సర్కార్ హయాంలో రాజకీయంగా అనేక కేసులు నమోదయ్యాయి. ఆ కేసుల వివరాలు పైన కొత్త ప్రభుత్వం ఆరా తీస్తోంది.ఉండవల్లి లోని చంద్రబాబు ఇంటిపై మాజీ మంత్రి జోగి రమేష్ దండయాత్ర చేసిన సంగతి తెలిసిందే. అప్పటి సీఎం జగన్ పై చంద్రబాబు కామెంట్స్ చేశారని ఆరోపిస్తూ భారీ వాహన శ్రేణితో ఉండవల్లి లోని చంద్రబాబు నివాసం పై జోగి రమేష్ దండయాత్ర చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో టిడిపి నేతలు ప్రతిఘటించారు కూడా. అయితే అప్పట్లో చిన్నపాటి కేసు మాత్రమే నమోదయింది. ఇప్పుడు అదే కేసులో జోగి రమేష్ తో పాటుగా వైసిపి ముఖ్య నేతలపై విచారణ జరిగే అవకాశం ఉంది.టిడిపి కేంద్ర కార్యాలయం పై వైసీపీ శ్రేణులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో పార్టీ కార్యాలయంలో అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం అయింది. అప్పట్లో సంచలనంగా మారింది. దేవినేని అవినాష్, అప్పి రెడ్డి కను సన్నల్లో ఈ దాడి జరిగినట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. ఆ సమయంలోనే సీఎంగా ఉన్న జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు బీపీ వస్తే ఇలాంటి ఘటనలే జరుగుతాయని తేలిగ్గా మాట్లాడారు. డిజిపి సైతం చిన్నపాటి ఘటనగా చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఈ కేసు విషయంలో సైతం పోలీసులు పట్టు బిగించే అవకాశం ఉంది. దేవినేని అవినాష్ తో పాటు అప్పిరెడ్డి పై ఉక్కు పాదం మోపే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు విజయవాడలో టిడిపి నేత పట్టాభి ఇంటిపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసు సైతం మళ్లీ తెరపైకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation



## నా పెళ్లికి రండి సార్

### మోడీని ఆహ్వానించిన వరలక్ష్మీ శరత్ కుమార్

ప్రధాని మోదీని పెళ్లికి ఆహ్వానించారు నటి వరలక్ష్మీశరత్‌కుమార్. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా వరలక్ష్మి టాలీవుడ్, కోలీవుడ్ ప్రముఖులను తన పెళ్లికి ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే సినీ ప్రముఖులను ఆమె స్వయంగా వెళ్లి పిలిచారు. తాజాగా కుటుంబ సమేతంగా వెళ్లి ప్రధానిని ఆహ్వానించారు. ఈ ఫొటోలను వరలక్ష్మి ఎక్స్‌లో షేర్ చేస్తూ మోదీకి థ్యాంక్స్ చెప్పారు. ప్రధానిని కలవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన బిజీ షెడ్యూల్‌లో కూడా తమతో మంచి సమయం గడిపినట్లు తెలిపారు. చాలా గౌరవంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శరత్‌కుమార్‌కు కూడా ఆమె ధన్యవాదాలు చెప్పారు. సీనియర్ నటుడు శరత్‌కుమార్ కుమార్తెగా వెండితెరకు పరిచయమైనా తన వైవిధ్యమైన నటన, విలన్ పాత్రలతో వరలక్ష్మి ఆకట్టుకుంటున్నారు. ప్రముఖ గ్యాలరిస్ట్ నికోలయ్ సచ్‌దేవ్‌తో త్వరలోనే పెళ్లి పీట లెక్కబోతున్నారు. దాదాపు ఏడేళ్లు ప్రేమించుకున్న వీళ్లిద్దరూ ఇటీవలే నిశ్చితార్థం చేసుకున్నారు. పెళ్లి సింపుల్‌గా చేసుకుంటున్నా రిసెప్షన్ మాత్రం చెన్నైలో గ్రాండ్‌గా చేసుకోనున్నట్లు తెలుస్తోంది.

## సినిమాటిక్ యూనివర్స్ చిత్రాలపై ఆసక్తి




### తదుపరి మువందుంటానన్న శంకర్

పాన్ ఇండియాలానే 'సినిమాటిక్ యూనివర్స్' పదం చిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తోంది. ఓ సినిమా కథా ప్రపంచాన్నో, అందులోని పాత్రలనో మరో సినిమాలో కొనసాగించడమే యూనివర్స్. హాలీవుడ్‌లో మొదలైన ఈ ట్రెండ్‌ను బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్ ఫాలో అవుతున్నాయి. ఆ కాన్సెప్ట్‌ను దక్షిణాది చిత్ర పరిశ్రమకు పరిచయం చేసిన క్రెడిట్ దర్శకుడు లోకేశ్ కనగరాజ్÷-కు దక్కుతుంది. 'ఖైదీ' (2019), 'విక్రమ్' (2022) సినిమాలు ఆ కోవకు చెందినవే. 2008లోనే ఆ సాహసం చేయాలని ప్రయత్నించారు డైరెక్టర్ శంకర్. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. 'రోబో' చిత్రీకరణ సమయంలో సినిమాటిక్ యూనివర్స్ ఆలోచన వచ్చిందని శంకర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. 'భారతీయుడు', 'ఒకే ఒక్కడు', 'శివాజీ'లోని హీరోల పాత్రలను కలుపుతూ ఓ ప్రాజెక్టు తీయాలనే ఆసక్తి కలిగింది. వెంటనే తన అసిస్టెంట్ డైరెక్టర్లను పిలిచి ఆ విషయం చెప్పా. ఏం సమాధానం ఇవ్వకుండా నవ్వారు. అది వారికి నచ్చలేదని అర్థం చేసుకున్నా. తర్వాత కుటుంబ సభ్యులు, స్నేహితులకు వివరించా. వారి నుంచీ ఆశించిన స్పందన రాలేదు. వారంతా సపోర్ట్ చేయకపోవడంతో తనఆలోచనే కరెక్ట్ కాదేమోనని ఊరుకున్నా. కొన్నాళ్ల తర్వాత 'అవెంజర్స్' మూవీ చూశాక.. 'భవిష్యత్తులో మీకు కొత్త తరహా కాన్సెప్ట్‌లతో సినిమా తీయాలనిపిస్తే వెంటనే తీసేయండి. లేదంటే ప్రపంచంలో ఎవరో ఒకరు తీసేస్తారు' అని నా అసిస్టెంట్లకు చెప్పా' అని తన తాజా చిత్రం 'భారతీయుడు 2' ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో శంకర్ వివరించారు. ఒకవేళ ఆయన అనుకున్నది సాధ్యమై ఉంటే 'శంకర్ సినిమాటిక్ యూనివర్స్' ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఫస్ట్ యూనివర్స్‌గా నిలిచి ఉండేది. ఆ మూడు సినిమాలు, అందులోని కథానాయకుల పాత్రలు ప్రేక్షకులపై మంచి ప్రభావం చూపిన సంగతి తెలిసిందే.

## భారతీయ సినీ పతాకను రెపరెపలాడించిన కల్కి

### నటుడు చిరంజీవి ప్రశంసల వర్షం

### నన్ను మరో ప్రపంచంలోకి తీసుకెళ్లిందన్న రాజమౌళి



ప్రభాస్ హీరోగా నటించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రంపై సినీ సెలబ్రిటీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. నాగ అశ్విన్ దర్శకత్వంలో సి. అశ్వినీదత్ నిర్మించిన ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చి సూపర్‌హిట్ టాక్ తెచ్చుకొంది. తాజాగా మెగాస్టార్, చిరంజీవి , రాజమౌళి ఈ చిత్ర బృందాన్ని సోషల్ మీడియాలో అభినందించారు. ఈ మేరకు చిరు ట్వీట్ చేశారు. 'కల్కి గురించి అన్ని చోట్ల చక్కని స్పందన వినిపిస్తోంది. నాగ్ అశ్విను మైథాలజీ, సైంటిఫిక్ జానర్ కథను ప్రభాస్, అమితాబ్, కమల్‌హాసన్, దీపికా వంటి భారీ క్యాస్టింగ్‌తో అద్భుతంగా తెరకెక్కించారు. నా అభిమాన నిర్మాతలు అశ్వినీదత్, ప్రియాంక, స్వప్నాలకు అభినందనలు. ప్యాషన్, కరేజ్‌తో టీమంతా సాధించిన సక్సెస్ ఇది. మన సినిమాలు భారతీయ జెండాను మరింత ఎత్తున రెపరెపలాడేలా చేస్తున్నాయని అన్నారు. ÷ాజమౌళి సినిమా గురించి ట్వీట్‌లో రివ్యూ ఇచ్చారు. 'కల్కి' మూవీలో కొత్త ప్రపంచం నిర్మాణాన్ని ఇష్టపడ్డా. అద్భుతమైన సెట్టింగ్‌లతో ఇది నన్ను మరో ప్రపంచంలోకి తీసుకెళ్లింది. డార్లింగ్ తన టైమింగ్, టాలెంట్‌తో చంపేశాడు. అమితాబ్ జీ, కమల్ సర్, దీపిక నుంచి ఫుల్ సపోర్ట్ దొరికింది. అయితే సినిమా చివరి 30 నిమిషాలు నన్ను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లింది. తమ ఎ÷-లాన్‌ను అమలు చేయడంలో వందశాతం ప్రయత్నం సక్సెస్ సాధించారు. నాగి, అలాగే మొత్తం వైజయంతి టీమ్‌కు అభినందనలు' అంటూ పోస్ట్ చేశారు. ÷-రభాస్ పెద్దమ్మ శ్యామలా దేవి ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. 1000 రెబల్ స్టార్‌లను కలిపితే అది ప్రభాసః అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఐమాక్స్‌లో సినిమాను వీక్షించిన ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సినిమాని ఆదరించిన పవన్ కల్యాణ్ ఫ్యాన్స్, ఇతర హీరోల ఫ్యాన్స, మా కుటుంబ అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ చిత్రంలో ÷ట్లు మరో స్థాయిలో ఉన్నాయి. వాటి గురించి చెప్పేందుకు మాటల్లేవ్' అంటూ ఆనందం వ్యక్తం చేశారు.




## రికార్డుల కోసం సినిమా తీయలేదు

### కల్కి నిర్మాత స్వప్నదత్ స్పష్టీకరణ

ప్రభాస్ తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ' విడుదలైనప్పటి నుంచి సోషల్ మీడియాలో దాని రికార్డ్స్ గురించి చర్చ నడుస్తూనే ఉంది. ప్రభాస్ గత చిత్రాల రికార్డులను ఇది క్రాస్ చేసిందా లేదా.. అంటూ నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. దీంతో ఈ విషయంపై నిర్మాతల్లో ఒకరైన స్వప్నదత్ స్పందించారు. తాము రికార్డుల కోసం సినిమా తీయలేదని వెల్లడించారు. 'ఇతర సినిమాల రికార్డులను 'కల్కి' క్రాస్ చేసిందా? అని కొందరు అభిమానులు ఫోన్ చేసి అడగడం చాలా ఆశ్చర్యంగా, హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటికే రికార్డులు సృష్టించిన వారెవ్వరూ మరోసారి వాటికోసమే సినిమాలు చేయరు. మేము ప్రేక్షకుల కోసం సినిమా తీశాం. ఎంతో ప్రేమతో దీన్ని రూపొందించాం అని పేర్కొన్నారు. ఇక 'కల్కి' మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.180కోట్లు వసూళ్లు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇండియాలో రూ.95కోట్లు వసూలు చేసినట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు నార్త్ అమెరికాలో 3.8మిలియన్ల డాలర్ల కలెక్షన్స్‌తో కల్కి రికార్డు నెలకొల్పింది. అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా రికార్డును సొంతం చేసుకుంది నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో అగ్ర నటీనటులు భాగమయ్యారు. అలాగే మృణాల్ ఠాకూర్ కూడా అతిథి పాత్రలో తళుక్కున మెరిశారు. తాజాగా మృణాల్ ఈ సినిమాలో తన పాత్ర గురించి మాట్లాడుతూ..'కల్కి' కోసం నిర్మాతలు నన్ను సంప్రదించినప్పుడు ఒక్క క్షణంలో అంగీకరించాను. చిత్రబృందంపై నాకు అపారమైన నమ్మకం ఉంది. 'సీతారామం' సమయం నుంచి వారు నాకు తెలుసు. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో భాగం కావడం ఆనందంగా ఉంది' అని తెలిపారు.

## మహాభారత పాత్రల వక్రీకరణ

### కల్కి సినిమాపై ప్రేక్షకుల్లో అసహనం

సినిమాల్లో కొన్నిసార్లు లాజిక్ ఉండదు. లాజిక్ లేకుండా కథలు సాగుతాయి. అయితే పురాణాల నుంచి తీసుకున్న కథల విషయంలోనూ ఇదే జరుగుతోంది. కల్కి విషయంలోనూ ఇదే జరిగింది. ఈ సినిమా తీయడానికి తనకి భారతీయ పురాణాలు స్ఫూర్తి అని చెప్పారు దర్శకుడు నాగ్ అశ్విన్ పలు సందర్భాల్లో. ఈ సినిమా కథ మొదలవడం ద్వాపరయుగంలో మహాభారత సంగ్రామం అయిన తరువాత శ్రీకృష్ణుడు, అశ్వద్ధామకి శాపం ఇస్తాడు. అలాగే అశ్వద్ధామ చేసిన పాపం పోవాలంటే కలియుగంలో కల్కిగా పుడతాను, అప్పుడు నువ్వు ఆ బిడ్డని కాపాడాలి అని కూడా చెప్తాడు కృష్ణుడు. ఇక కథ కలియుగంకి వస్తుంది. దీపికా పదుకోన్ గర్భంలో పెరుగుతున్న బిడ్డ కల్కి అవతారమని అశ్వద్ధామ (అమితాబ్ బచ్చన్) ఆ బిడ్డని కాపాడటానికి సర్వప్రయత్నం చేస్తూ ఉంటాడు. చివర్లో విలన్స్ పైచేయిగా అనిపించినప్పుడు భైరవ పాత్రలో వున్న ప్రభాస్‌ని కర్ణుడిగా చూపించి, అశ్వద్ధామకి సహాయం చెయ్యడానికి వస్తాడు. అదే సమయం లో కురుక్షేత్ర యుద్ధంలో కర్ణుడితో యుద్ధం చేస్తున్న అర్జునుడు కర్ణుడు ధాటికి తట్టుకోలేక అతని రథం కొంచెం వెనక్కి వెళుతుంది, ఎందుకంటే కర్ణుడి ప్రభావం



తట్టుకోలేక అర్జునుడు వెనకడుగు వేసినట్టుగా చూపిస్తారు. ఈ సినిమా చూసి బయటకి వచ్చిన ప్రేక్షకులకి మాత్రం ఇది మింగుడు పడటం లేదు. ఎందుకంటే కర్ణుడు, అశ్వద్ధామ ఎక్కడ స్నేహం కలిపారు, ఏ భారతంలో చెప్పారు? అలాగే అర్జునుడిపై కర్ణుడిని గొప్ప వీరుడుగా చూపించాడు. ఇది కూడా భారతంలో ఎక్కడ వుంది? మరి ఏ పురాణాలు నాగ్ అశ్విన్ చదివారు అని బయటకి వచ్చిన ప్రేక్షకులు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. మహాభారతంలో కర్ణుడు గొప్ప వీరుడే, కానీ అర్జునుడి కన్నా కాదు. కర్ణుడు ఎంత గొప్ప దానాలు చేసినా, గొప్ప వీరుడైనా అధర్మంవైపు వుండి యుద్ధం చేశాడు. అలాగే అర్జునుడి చేతిలో కురుక్షేత్రం కన్నా ముందు చాలాసార్లు ఓడిపోయాడు. అనేక సందర్భాల్లో కర్ణుడిపై అర్జునుడిదే పైచేయి అవుతుందన్నది మహాహభారత కథ. కర్ణుడు ఓడిపోతూ ఉంటాడు, అంతేకానీ కర్ణుడు ఎప్పుడూ గెలవలేకపోయాడు. ఇక కర్ణుడికి గురువైన ద్రోణాచార్యుడుపై కూడా గురుభక్తి లేదు. ఎన్నోసార్లు ద్రోణాచార్యుడుని అధిక్షేపించాడు కర్ణుడు, అశ్వద్ధామకి కూడా అందుకే కర్ణుడు అంటే పడదు. కర్ణుడు మాటలు విని దుర్యోధనుడు పాడైపోతున్నాడు అని అశ్వద్ధామ కూడా ఎన్నోసార్లు హెచ్చరించాడు. అందువలన అశ్వద్ధామకి, కర్ణుడికి స్నేహం ఎక్కడా వున్నట్టుగా భారతంలో లేదు. అశ్వద్ధామకి పాండవులపై కోపం ఎప్పుడు వచ్చిందంటే, తన తండ్రి ద్రోణాచార్యుడని అన్యాయంగా చంపారని అతను భావించాడు. దృష్టద్యుమ్నుడు కత్తితో ద్రోణాచార్యుడు తల నరుకుతాడు, అది చూసి అశ్వద్ధామ పగ పెంచుకుంటాడు. అయితే ఎక్కడా కూడా కర్ణుడికి, అశ్వద్ధామకి స్నేహం ఉందని మాత్రం చెప్పలేదు. అలాగే అర్జునుడు కన్నా కర్ణుడు ఎందులోనూ సమానుడు కాదు. మరి నాగ్ అశ్విన్ ఎక్కడ పురాణాలూ చదివాడో అర్థం కావటం లేదని ప్రేక్షకులు తలలు పట్టుకుంటున్నారు. అర్జునుడిపై కర్ణుడిని ధీరోదాత్తముగా చూపించడం ప్రేక్షకులకి ఒక పట్టాన మింగుడు పడటం లేదు.

## ఆ శుభవార్త ముందే పంచుకుంటా: విక్కీ కౌశల్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ప్రెగ్నెంట్ అంటూ కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై ఆమె భర్త విక్కీ కౌశల్ స్పందించారు. తన కొత్త చిత్రం ప్రమోషన్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ రూమర్ గురించి మాట్లాడారు. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అని చెప్పారు. ఇక పెళ్లి తర్వాత తనలో వచ్చిన మార్పులపై విక్కీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పెళ్లి తర్వాత ప్రతిఒక్కరిలో మార్పు వస్తుంది. మరో వ్యక్తితో కలిసి జీవితాన్ని ప్రారంభించడం చాలా పెద్ద విషయం. అప్పటివరకు మన కోసం ఆలోచిస్తాం.. వివాహం అనంతరం ఇద్దరి గురించి ఆలోచించాలి. ప్రతీ నిర్ణయం ఇద్దరికీ అనుగుణంగా తీసుకోవాలి. నా 36 ఏళ్ల జీవితంలో మొదటి 33 ఏళ్ల కంటే గత రెండున్నరేళ్లలోనే ఎంతో ఉన్నతంగా ఆలోచించడం ప్రారంభించాను. వివాహం తర్వాత ఎన్నో విషయాల్లో మార్పు వచ్చింది' అని చెప్పారు. కత్రినా - విక్కీలు 2021డిసెంబర్‌లో ఒక్కటైన విషయం తెలిసిందే. విక్కీ కౌశల్ త్వరలోనే 'బ్యాడ్ న్యూజ్'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆనంద్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో త్రిప్తి దిమ్రి, అమీ విర్క్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. వాస్తవిక సంఘటనల ఆధారంగా రానున్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్ జులై 19న ప్రేక్షకుల ముందుకురానుంది.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com